



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి - 04 సంచిక - 310 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ గురువారం 19 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-

## వరద బాధితులకు
## అండగా దాతల విరాళాలు

**- లోకేశ్‌ను కలిసి చెక్కులు అందచేత**





**అక్షర విజేత, అమరావతి,**

వరద బాధితులకు అండగా నిలిచేందుకు దాతలు మేము సైతం అంటూ ముందుకొస్తున్నారు. బుధవారం నాడు ఉండవల్లిలో మంత్రి నారా లోకేష్‌ను కలిసిన పలువురు.. ఆయనకు విరాళాలు అందజేశారు. గుంటూరుకు చెందిన దామచర్ల శ్రీనివాసరావు ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రతినిధులు రూ.6,01,116 అందజేశారు.

# కొత్త మద్యం పాలసీకి
# ఎపి కేబినెట్ ఆమోదం



- అన్ని బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చేలా పథకం
- అందుబాటులోకి రూ.99కే నాణ్యమైన మద్యం
- భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీరామరాజు పేరు
- చట్ట సభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు
- వాలంటీర్ల వ్యవస్థ పునరుద్ధరణపై కేబినేట్‌లో చర్చ

**అక్షర విజేత, అమరావతి,**

కొత్త మద్యం పాలసీకి ఎపి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ప్రైవేట్ మద్యం దుకాణాలకు అనుమతిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.100 లోపు నాణ్యమైన మద్యం అందుబాటులోకి తేవాలని మంత్రివర్గం నిర్ణయించింది. రూ.99కే నాణ్యమైన మద్యం అందుబాటులోకి తేవడానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సీఎం చంద్రబాబు ప్రకటించిన వరద సాయం ప్యాకేజీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. బీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబెట్టుకున్నారు. చట్ట సభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మంత్రిమండలి సమావేశంలో తీర్మానం చేశారు. బీసీలకు రిజర్వేషన్లపై కేంద్రానికి చంద్రబాబు కేబినెట్ సిఫార్సు చేసింది. బీసీలకు రిజర్వేషన్ల తీర్మానంపై చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సుదీర్ఘంగా సాగిన ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ భేటీలో నూతన మద్యం విధానానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. నాణ్యమైన మద్యం బ్రాండ్లు అందుబాటులో ఉంచాలని నిర్ణయించింది. సగటు మద్యం ధర రూ.99 నుంచి అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు. భోగాపురం విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు విమానాశ్రయంగా నామకరణం చేస్తూ మంత్రివర్గం నిర్ణయం

## నటి జత్వాని కేసులో
## పూర్తిస్థాయి విచారణ

**- ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు**



**అక్షర విజేత, అమరావతి,**

ముంబై నటి కాదంబరి జత్వాని కేసులో పూర్తిస్థాయి విచారణ కొనసాగుతుందని ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. నివేదిక వచ్చిన తరువాత కేసులో భాగస్వామ్యమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఏలూరులో ఆయన బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జత్వాని కేసులోప్రాథమిక విచారణ అనంతరం పోలీసుల అధికారులపై చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ఐఏఎస్ అధికారులపై చర్యలు తీసుకోవడానికి ఉన్న చట్టలను పరిగణనలోకి తీసుకుంటామని, అదేవిధంగా అధికారుల వివరణను సైతం తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో పోలీసుల సంక్షేమానికి కొన్ని కార్యక్రమాలు చేపట్టామని, పోలీస్ క్యాంటీన్లకు వర్కింగ్ క్యాపిటల్ కింద రూ. 4.7 కోట్లు ఇచ్చామని తెలిపారు. పోలీసులు ధైర్యంగా పనిచేసేలా సంసిద్ధం చేస్తున్నామని, ప్రజలకు జవాబుదారిగా పనిచేయడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని అన్నారు. పెండింగ్‌లో ఉన్న పోలీసు స్టేషన్ల భవనాలను త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. పోలీసు వాహనాల కొనుగోలు, పీఎస్‌లల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిధుల కేటాయింపునకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. సమాజంలో ప్రస్తుతం చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు జరుగుతున్న లైంగిక దాడి ఘటనలు సిగ్గుచేటని డీజీపీ ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని అవగాహన సదస్సుల ద్వారా అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## రాహుల్ గాంధీపై బిజెపి నాయకులు
## చేస్తున్న వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నాం

**- కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు**



**అక్షర విజేత, అమరావతి,**

ఏఐసీసీ అగ్రనేత, పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ గారిపై ఢిల్లీ బీజేపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే తన్విందర్ సింగ్ చేసిన వివాదస్పద వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంమరియు శివసేన షిండే వర్గం ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు అసహనానికి గురిచేస్తున్నాయిఒకరెమో రాహుల్ గాంధీ బయటకు వస్తే చంపేస్తామని, మీ నానమ్మ ఇందిరా గాంధీకి పట్టిన గతి నీకు పడుతుందని బహిరంగంగా మాట్లాడుతారుఇంకొకరేమో రాహుల్ గాంధీ గారి నాలుక కోస్తే 11 లక్షల బహుమానం ఇస్తామంటారు ఇప్పటి వరకు బీజేపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. ప్రధాన మంత్రి మోడీ కానీ, హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా కానీ ఈ విషయంలో కనీసం స్పందించలేదు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నాయకుల ఆగ్రహానికి గురికాకముందే బిజెపి ప్రభుత్వం వెంటనే స్పందించి వారిపై చర్యలు తీసుకోవలన్నారు వివాదాస్పద వ్యాఖ్యలు చేసినందుకు బిజెపిపై నిరసన వ్యక్తం చేస్తూ వారిని వెంటనే అరెస్టు చేయాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసన వ్యక్తం చేయాలని పిలుపుని ఇస్తున్నాం రేపటినుండి జిల్లా వ్యాప్తంగా బీజేపీ నేతల దిష్టిబొమ్మలను దగ్ధం చేయాలి.. రాహుల్ గాంధీ గారిపై బీజేపీ నేతలు వరసగా చేస్తున్న తీవ్రమైన వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రజాస్వామ్య వాదుల మద్దతుతో నిరసన కార్యక్రమాలు చేపడతాం అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసు రావు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులైన శ్రీ పండ్ల రాజు శ్రీ గుడుగుల శ్రీనివాస్ శ్రీ గోనెశ్రీనివాస్ పంపరి లక్ష్మణ్ వలపుశెట్టి భాస్కర్ సర్వర్ కిరణ్ లక్కపత్తిని గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## వైసీపీకి బిగ్ ఝలక్.. కీలక నేత,
## మాజీ మంత్రి బాలినేని రాజీనామా



**అక్షర విజేత, అమరావతి,**

ఏపీలో వైసీపీకి బిగ్ షాక్‌తగిలింది. ఒంగోలుకు చెందిన వైసీపీకి కీలక నేత, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి( పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. రాజీనామాలేఖను వైసీపీ అధ్యక్షుడు , మాజీ సీఎం వైఎస్ జగన్(%హ జీుస్త్రుఅ%) కు పంపించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ విలువలు నమ్ముకుని ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి రెండుసార్లు మంత్రిగా పనిచేశానని వెల్లడించారు.కొన్ని కారణాలతో పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు. రాష్ట్రం ప్రగతిపథంలో రాజకీయాలకు అతీతంగా పయనిస్తే అభినందిస్తానని అన్నారు. రాజకీయంలో రాజకీయాలు వేరు, బంధుత్వం వేరని వెల్లడించారు. జగన్ నిర్ణయాలు సరిగా లేనప్పుడూ తాను వ్యతిరేకించానని గుర్తు చేశారు.రాజకీయాలోల భాష గౌరవంగా, హుందాతనంగా ఉండాలని, రాజకీయాల్లో విలువలు కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. సహాయం కోసం తన వద్దకు వచ్చినా వారికి రాజకీయాలకు అతీతంగా సేవలందించానని తెలిపారు. బాలినేని రేపు జనసేన అధినేత,డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ను కలిసి త్వరలో ఆ పార్టీలో చేరనున్నట్లు సమాచారం.

## కొత్త మద్యం పాలసీకి ఎపి కేబినెట్ ఆమోదం

తీసుకుంది. వాలంటీర్ల వ్యవస్థ పునరుద్ధరణపై కేబినేట్ సమావేశంలో చర్చించారు. గతేడాది ఆగస్టులోనే వాలంటీర్ల కాలపరిమితి ముగిసిందని అధికారులు తెలిపారు. ఏడాది క్రితమే వాలంటీర్లను జగన్ తొలగించారని.. 2023లో వాలంటీర్ల పదవీకాలం ముగిసినా రెన్యువల్ చేయలేదని మంత్రులు పేర్కొన్నారు. తప్పుడు విధానాలు.. దొంగ పద్ధతుల్లోనే జగన్ పాలన సాగించారని పలువురు మంత్రులు వ్యాఖ్యానించారు. వాలంటీర్ల పునరుద్ధరణపై మరింత సమాచారం తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. గత ప్రభుత్వంలో సాక్షి పత్రిక కొనుగోళ్ల పేరిట జరిగిన అవకతవకలపై కేబినెట్‌లో చర్చ జరిగింది. రెండేళ్లలోనే సాక్షి పత్రిక కొనుగోళ్ల కోసం ప్రభుత్వ ఖజానా నుంచి రూ.205 కోట్లు ఖర్చు చేశారని మంత్రులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సాక్షికి జరిపిన చెల్లింపులపై విచారణకు సీఎం ఆదేశించారు. వాలంటీర్లు, సచివాలయాలకు దిన పత్రికల కొనుగోలుకు నెలనెలా ఇచ్చే రూ.200 రద్దు చేశారు. పోలవరం డయాఫ్రమ్ వాల్ నిర్మాణం సీడబ్ల్యూసీ సూచనల మేరకు పాత ఏజన్సీకే ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ఒకే ఏజెన్సీకే పనులు కేటాయించడం వల్ల తదనంతరం ఏమైనా సమస్యలు తలెత్తినా ఏజెన్సీ బాధ్యత ఉంటుందని మంత్రివర్గం అభిప్రాయపడింది. ప్రజారోగ్యానికి ప్రాధాన్యమిస్తూ 'స్టెమీ' పథకం ప్రారంభం కానుంది. ఆధార్ తరహాలో విద్యార్థులకు 'అపార్' గుర్తింపు కార్డులు ఇవ్వాలని నిర్ణయించారు. హోంశాఖలో కొత్త కార్పొరేషన్ ఏర్పాటు.. కొత్త కార్పొరేషన్‌కు రూ.10 కోట్ల కార్పస్ ఫండ్ ఇవ్వనున్నారు. గత ప్రభుత్వం సాక్షి పత్రిక కొనుగోళ్లల్లో చేసిన అవకతవకలపైనా కేబినెట్‌లో చర్చ జరిగింది. రెండేళ్లల్లోనే సాక్షి పత్రిక కొనుగోళ్ల కోసం ప్రభుత్వ ఖజానా నుంచి రూ. 205 కోట్లు ఖర్చు చేశారని మంత్రిమండలి సమావేశంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలియజేశారు. నిబంధనలకు విరుద్ధంగా సాక్షికి జరిపిన చెల్లింపులపై విచారణకు ఆదేశిద్దామని ముఖ్యమంత్రి చెప్పారు. సాక్షి పత్రిక సర్క్యులేషన్ ఎంతుంది..ఏ నిబంధనల ప్రకారం సాక్షి పత్రిక కొనుగోళ్లకు నిధులు కేటాయించారనే దానిపైనా ఎంక్వైరీ వేయాలని పలువురు మంత్రులు పేర్కొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

రాయదుర్గం మండలంలోని స్థానిక కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా విభాగం ఆద్వర్యంలో చేపట్టిన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నిర్వహించారు కే టి ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డా ఆర్. రఘురామ మూర్తి మాట్లాడుతూ, సెప్టెంబర్ 17వతేదీ నుండి అక్టోబర్ 02 తేదీ వరకు స్వచ్ఛత ప్రాముఖ్యత ను అనుసరించి వివిధ కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు, కళాశాల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు శ్రమదానం ద్వారా కళాశాల ఉద్యాన పరిసరాలను శుభ్రం చేయడం జరిగిందన్నారు. బుధవారం రాయదుర్గం పట్టణంలోని కోతిగుట్ట సర్కిల్ నందు వాలంటీర్లు ర్యాలీని ఘనంగా నిర్వహించారు పరిశు భ్రత వైపు అడుగు వేయండి , వ్యాధులను ప్రాల ద్రోలండి , పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం ఆరోగ్యాన్నీ కాపాడు కుందాం అంటూ కోతిగుట్ట ప్రదేశాల్లో ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైస్.ప్రిన్సిపాల్ డా" శ్రీనివాసులు, ఎన్. ఎస్. ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డి. నారాయణ జి. కోదండరాములు సి.దొడ్డ నాగప్ప , ఎన్. ఎస్.ఎస్.వాలంటీర్లు , కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నంద్యాల లోని చెరువు కట్ట క్రింద వెలసినహజరత్ సయ్యద్ షా వలి (రా..హ..) హజరత్ సైదాని మా దర్గా నందు మిలాద్.. ఏర్పాటు..





**అక్షరవిజేత. నంద్యాల :**

నంద్యాల లోని చెరువు కట్ట క్రింద వెలసిన హజరత్ సయ్యద్ షా వలి (రా..హ..) హజరత్ సైదాని మా దర్గా నందు మిలాద్ సందర్భంగా స్వామి ప్రత్యేక ప్రార్ధనలు పాతిహాలు నిర్వహించబడును అన్నదాన వితరణ కార్యక్రము నిర్వహించబడును కావున కార్యక్రము భక్తుదులందరూ విచ్చేసి స్వామివారి పాత్రులు అవుతారని ఆశిస్తున్నాము దర్గా కమిటి నంద్యాల

# మనం తినే ఆహారమే మన ఆరోగ్యాన్ని కాపాడుతుంది : స్వామి

**అక్షరవిజేత,భీమవరం:**

మండల కేంద్రమైన వీరవాసరం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పకృతి వ్యవసాయ భీమవరం డివిజన్ ఇన్చార్జ్ స్వామి ఆధ్వర్యంలో అగ్నిఅస్త్రం కాషాయం తయారుచేసి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనం తినే ఆహారమే మన ఆరోగ్యాన్ని కాపాడుతుందన్నారు. ఒక ఎకరానికి తయారీ విధానాన్ని రైతులకు వివరించారు. ఆవు మూత్రం 10 లీటర్లు, వేప ఆకులు 5 కేజీలు, పొగాకు కేజీ, పచ్చిమిర్చి కేజీ, వెల్లుల్లి అరకేజీ అగ్ని అస్త్రం తయారు చేయడానికి అవసరమన్నారు. ఒక పాత్రలో ఆవు మూత్రం తీసుకుని అందులో పొగాకు కాడలు, పచ్చిమిర్చి, వేపఆకులు, వెల్లుల్లిపాయలు, వెల్లుల్లిపాయలు విడివిడిగా మెత్తగా నూరి పాత్రలో వెయ్యాలన్నారు. పాత్ర పై మూత పెట్టి నాలుగు సార్లు పొంగు వచ్చేటట్లు బాగా ఉడికించాలన్నారు. కర్రతో ఈ మిశ్రమాన్ని కలపాలి, ఆ తర్వాత 48 గంటలు చల్లారిన తర్వాత పల్చటి గుడ్డతో వడగట్టి ఒక డబ్బాలో వేసినట్లయితే అగ్ని అస్త్రం తయారవుతుందన్నారు. ఇది ఆరు నెలల వరకు నిల్వ ఉంటుందన్నారు. తయారైన అగ్ని అస్త్రం ఎకరానికి 3 నుండి 6 లీటర్లు తీసుకుని 200 లీటర్లు నీటిలో కలిపి పంటపై పిచికారి చేయాలి చేసినట్లయితే మొవ్వ పురుగు, అన్ని రకాల కాండం తులసి, కాయతొలుచు పురుగు నివారించు కావొచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో, మాస్టర్ ట్రైనర్ రమేష్, మండల ఇంఛార్జి యూనిట్ ఇంఛార్జి వినోద్



కుమార్, ఐ సి ఆర్ పి లు దుర్గా వేణి, త్రిమూర్తులు, అంబేద్కర్, పటేశ్వరారావు, కుమారి, వేణు, సుధ, మాధవి రైతులు, ఎస్ ఎస్ జి మహిళలు పాల్గొన్నారు.

## భక్తులను అలరించిన కూచిపూడి నృత్యప్రదర్శన




**అక్షరవిజేత, శ్రీశైలం :**

శ్రీశైలం దేవస్థానం నిర్వహించిన ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధనవేదికపై బుధవారం హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో వినాయక ప్రార్థన, వినాయకకౌత్వం, భో... శంభో, అంబాపరాకు, శివతాండవం, ప్రణవంలో కొలువైన పరమేశ్వరి, పూజా నృత్యం తదితర గీతాలకు సహస్ర, ధృతి, శ్రీనిఖ, మోక్ష, రేణుజ, చైత్ర, అక్షయ్య, సుధ, జాబిలి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

**అక్షరవిజేత, శ్రీశైలం :**



లోక కల్యాణం కోసం దేవస్థానం బుధవారం ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. సాక్షిగణపతిస్వామివారికిపంచామృతాలతోనూ,పలుఫలో దకాలతోనూ, హరిద్రోదకం, గందోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించటం జరిగింది.

## పోలీసు కమిషనర్‌ను కలిసిన మైలవరం ఎ.సి.పి. ప్రసాదరావు



**అక్షర విజేత, కృష్ణా జిల్లా బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సాధారణ బదిలీల నేపధ్యంలో ఇంటిలిజెన్స్ డి.ఎస్.పి.గా పని చేస్తున్న వై.ప్రసాదరావు ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనరేట్ నందు మైలవరం ఏ.సి.పి.గా బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా బుధ వారం మైలవరం ఏ.సి.పి. కార్యాలయం నందు బాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీస్ కమిషనర్ వారి కార్యాలయం నందు నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబుని మర్యాదపూర్వకంగా కలిశారు.

## పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత సామాజిక బాధ్యత సర్పంచ్ భరత్ బాబు




**అక్షర విజేత, దేవరపల్లి**

దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలో గ్రామ స్వచ్ఛతహీ సేవా పక్షోత్సవాల సందర్భంగా స్వచ్ఛత రన్ కార్యక్రమాన్ని గ్రామ పంచాయితీ ఆద్వర్యంలో నిర్వహించారు

జడ్పీ హైస్కూల్ నుండి గ్రామ కూడలి వరకూ పంచాయితీ సచివాలయ సిబ్బంది విద్యార్థులు పారిశుధ్య అవగాహనా ర్యాలీ నిర్వహించారు పంచాయితీ కార్యదర్శి రాణి సచివాలయ కార్యదర్శి గారపాటి రవికుమార్ హైస్కూల్ సిబ్బంది ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఛత్రపతి శివాజీ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం నందు పౌర్ణమి పూజ వేడుకలు

**రామసముద్రం. సెప్టెంబర్ 18 అక్షర విజేత.**



రామసముద్రం మండలంలో అంగరంగ వైభవంగా పౌర్ణమి పూజ వేడుకలు గుంతల పేట సమీపాన వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం నందు అత్యంత వైభవంగా జరిగాయి. ఉదయం స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి మహా మంగళహారతి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. స్వామివారిని చూసేందుకు మండల నల్లమోల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయం వద్ద గొప్ప అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఆలయ ప్రాంగణం మొత్తం విద్యుత్ దీపాలంకరణతో కళకళలాడింది. అరికెల గ్రామం నందు వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం నందు పౌర్ణమి పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. స్వామివారికి ఉదయాన ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ ప్రాంగణం వద్ద గొప్ప అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆ రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా చెక్క భజనలు కోలాటాలు హరికథలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాయ్ బాయ్ గణేశ



**రామసముద్రం.సెప్టెంబర్ 18 అక్షర విజేత.**

రామసముద్రం మండల కేంద్రంలోని గాజుల నగరం సమీపన ఏ ఎస్ కాలనీ నందు 11రోజులుగా భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న వినాయకుడిని బుధవారం అంగరంగ వైభవంగా పురవీధులలో ఊరేగిస్తూ నిమర్జన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు ఇంటింట కర్పూర హారతులు పట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీగా బళ్లారి డ్రమ్స్ డీజే నడుమ యువకుల కోలాహలం చేస్తూ ఆడుతూ పాడుతూ రంగుల జల్లుతూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం సమీపాన ఉన్న చెరువులో స్వామివారిని నిమర్జన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ కాలనీ యూత్ అసోసియేషన్ మెంబర్స్ ఈశ్వర్, గణేష్,సూరి, నారాయణస్వామి,భాస్కర్,హరి, సన్నీ,అర్జున్,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అభి వాదం చేసిన ఎమ్మెల్యే

### - ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



**అక్షర విజేత, దేవరపల్లి**

మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ లో బుధవారం జరిగిన సమీక్ష సమావేశంలో. 100 రోజుల పాలన పై ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్చార్జిలతో రాష్ట్ర ముఖ్యమంత్రి. నారా చంద్రబాబు నాయుడు పాలనపై సమీక్ష నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గోపాలపురం నియోజకవర్గం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు. ముఖ్యమంత్రికి అభివాదం చేశారు.

# ఎన్ఎండి ఫిరోజ్ కి 50,000 చెక్కును అందజేసిన సర్వజ్ఞ స్కూల్ సరస్వతి విద్యా మందిర్ కరస్పాండెంట్ నాగభూపాల్ రెడ్డి

**అక్షరవిజేత. నంద్యాల :**
నంద్యాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పిలుపుమేరకు నంద్యాల సర్వజ్ఞ స్కూల్ సరస్వతి విద్యా మందిర్ కరస్పాండెంట్ జి నాగభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో 50,000 రూపాయల చెక్కును విజయవాడ వరద బాధితులకు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వరదలు రావడం చాలా బాధాకరమైన విషయమని చాలామంది ప్రజలు నిరుపేదలుగా మిగిలారని వారికోసం మా వంతు సహాయార్థం ఈ 50,000 అమౌంట్ ని సీఎం రిలీఫ్ ఫండ్ కి అందజేస్తున్నామని తెలియజేశారు అనంతరం ఎన్ఎండి ఫిరోజ్ వారిని అభినందించడం జరిగింది. అందరూ ఇలా ముందుకొచ్చి తమ వంతు సహాయ సహకారాలు వరద బాధితులకు అందించాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నంద్యాల ప్రవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి నంద్యాల ప్రైవేట్ స్కూల్స్




అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రటరీ బి భాస్కర్ నంద్యాల ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ టౌన్ ప్రెసిడెంట్ బాల మద్దిలేటి అశ్వక్ అహ్మదు దశరథ రామిరెడ్డి నెరవాటి రోహిత్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రోత్సాహభరితంగా.... హ్యాకథాన్ ఇన్నోవేషన్ టీమ్ స్పిరిట్

**అక్షర విజేత విజయనగరం ప్రతినిధి:**
సృజనాత్మకత మరియు సమస్య పరిష్కార ప్రదర్శనలో, ఐ.ఐ.సి ప్రెసిడెంట్ డా. ప్రవీణ్ కల్లా (ప్రొఫెసర్, మెకానికల్) నేతృత్వంలోని ఎం.వీ.జీ.ఆర్ ఐ.ఐ.సి బృందం ప్రతిష్టాత్మక స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ (ఎస్.ఐ.హెచ్) 2024 కోసం జట్లను నామినేట్ చేయడానికి ఎం.వీ.జీ.ఆర్ ఇంటర్నల్ హ్యాకథాన్ 2024 విజయవంతంగా నిర్వహించబడిరది. ఈ రెండు రోజుల వర్చువల్ ఈవెంట్‌లో, 170 మంది ఔత్సాహిక విద్యార్థులతో కూడిన 30 కంటే ఎక్కువ బృందాలు తమ వినూత్న ప్రతిపాదనలను ప్రదర్శించడానికి కలిసి వచ్చాయి.ఎం.వీ.జీ.ఆర్ ఐ.ఐ.సి వెబ్ పోర్టల్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా, హ్యాకథాన్ లో పాల్గొనేవారికి వివిధ సవాళ్లకు పరిష్కారాలను ఆలోచనాత్మకంగా మార్చడానికి మరియు అభివృద్ధి చేయడానికి సహకార స్థలాన్ని అందించింది. ఎం.వీ.జీ.ఆర్ నుండి అధ్యాపకులు మరియు ఐ.ఐ.సి సభ్యులతో సహా ఐదుగురు కంటే ఎక్కువ గౌరవనీయమైన జ్యూరీ సభ్యుల ప్యానెల్, ప్రతి బృందం యొక్క ప్రతిపాదనలను క్షుణ్ణంగా మూల్యాంకన ప్రక్రియను నిర్వర్తించారు. హ్యాకథాన్ ఫలితాలను అధికారికంగా ఎం.వీ.జీ.ఆర్ వెబ్‌సైట్‌లో డా. ఆర్. రమేష్ (ప్రిన్సిపల్, ఎం.వీ.జీ.ఆర్) ప్రకటించారు, ఆయన హ్యాకథాన్ లో పాల్గొన్న జట్లను అభినందించారు మరియు వారి భవిష్యత్ విజయంపై ఆశాభావం వ్యక్తం చేశారు. ఎం.వీ.జీ.ఆర్ ప్రిన్సిపాల్ డా. ఆర్.రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, వ్యవస్థాపక నైపుణ్యాలను పెంపొందించడంలో ఈ అనుభవం ఎంతో ప్రాముఖ్యతసంతరించుకుందని, స్టార్టప్‌లు మరియు పేటెంట్‌లను ప్రారంభించడంపై దృష్టి పెట్టాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ



సంవత్సరం హ్యాకథాన్ విద్యార్థులలో నూతన ఆవిష్కరణల స్ఫూర్తిని పెంపొందించడమే కాకుండా రాబోవు తరం సమస్యలను పరిష్కరించేవారికి,ఆవిష్కర్తలకు సాధికారత కల్పించేందుకు ఎం.వీ.జీ.ఆర్ నిబద్ధతను బలపరిచిందని పేర్కొన్నారు. రాబోయే ఎస్.ఐ.హెచ్ 2024 కోసం బృందాలు సిద్ధమవుతున్న వేళ, సాంకేతికత మరియు వ్యవస్థాపకతలో శ్రేష్ఠత దిశగా ఎం.వీ.జీ.ఆర్ ప్రయాణంలో మరో అధ్యాయాన్ని గుర్తు చేస్తూ, ఆ ఉత్సాహం అందరిలో స్పష్టంగా కనపడతుందని ఆనందాన్ని వ్యక్తం చేసారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ప్రక్షాళన అవసరమే! సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి

**అక్షర విజేత విజయనగరం ప్రతినిధి:**
రాష్ట్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో బ్రిటీష్ కాలంనాటి రాచరికపు పోకడకు స్వస్తి చెప్పేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు అద్భుతమని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి హర్షం వ్యక్తం చేశారు. బుధవారం విజయనగరం వెస్ట్ సబ్ రిజిస్ట్రార్ లక్ష్మణరావు రావుతో సమావేశమై కార్యాలయాన్ని పరిశీలించిన తరువాత పాత్రికేయులతో ఆయన మాట్లాడారు. తమ అస్తుల క్రయ,విక్రయాలకు సంబంధించే పనుల నిమిత్తం వచ్చే ప్రజలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద గంటలకొద్దీ నిరీక్షించి,నీరసించే పరిస్థితులు రాష్ట్రంలో ప్రతి చోట నెలకొన్నాయన్నారు. క్రయవిక్రయాలు ద్వారా ప్రభుత్వానికి ఆదాయాన్ని అందించే ప్రజలకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కనీసం సౌకర్యాలు ఉండవని,ఊహించని స్థాయిలో మధ్యవర్తులు,అవినీతి విలయతాండవం చేస్తుందని ఆరోపించారు.పైగా ఒక్కో చోట ఒక్కో విధంగా అధికారులు ఫీజులు వసూలు చేస్తున్నారని ప్రశ్నిస్తే సమాధానం చెప్పే తీరిక అధికారులకు, సిబ్బందికి ఉండదని భీశెట్టి మండిపడ్డారు, రెవెన్యూ, స్టాంప్స్,రిజిస్ట్రేషన్ విభాగం ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సీనియర్ ఐఏఎస్ అధికారి ఆర్పీ సిసోడియా ఒక అడుగు ముందుకు వేసి సబ్ రిజిస్ట్రార్ లు కూర్చునే తీరుని,



రాచరికపు పోకడలను రద్దుచేయాడానికి రాష్ట్ర మంతా 290 కార్యాలయాల్లో నూతన విధానం అమలుచేయడం అభినందనీయమని అన్నారు,అంతా సామాన్యులమనే భావన కలగచెయ్యడం మంచిదని,ప్రతి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా అధికారు,సిబ్బంది ప్రజలకు సేవలు అందించాలని,సబ్ రిజిస్ట్రార్‌ని ప్రజలు ప్రత్యేకంగా కలిసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు, రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో అత్యంత పారదర్శకంగా ప్రజల పనులు జరిగేలా ఉన్నతస్థాయి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని భీశెట్టి కోరారు

## ఖాదర్ బాబా దర్బార్‌లో ఘనంగా సాబీర్ కలియరి మహాత్ముల జన్మదిన వేడుకలు



**అక్షర విజేత విజయనగరం ప్రతినిధి:**
ఉత్తరాఖండ్‌లో వేంచేసి ఉన్న సూఫీ పరంపరలో సూర్యకాంతిల వెలుగొందే మహాఅధ్యాత్మిక సమర్థ సద్గురు హుజూర్ హజరత్ అల్లావుద్దీన్ అలీ అహ్మద్ మగ్దూం సాబీర్ కలియరి మహాత్ముల జన్మదిన వేడుకలు మంగళవారం రాత్రి అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. హజరత్ ఖాదర్‌షా ఖాదర్‌వలి(ర.అ)వారి దర్గాలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం దర్బార్‌లో మిఠాయిలు పంచిపెట్టారు. ముహ్మద్ అహమ్మద్ ఈకార్యక్రమాన్ని నిర్వహించి మహనీయులకు ఫాతేహా(నైవధ్యం సమర్పించి తదుపరి 600 మందికి అన్నసమారాధన నిర్వహించారు.

## అబ్బే!...మీ పనితీరు బాగులేదు: ఐసిడిఎస్ శాఖపై కలక్టర్ అసంతృప్తి

**అక్షర విజేత విజయనగరం ప్రతినిధి:**
మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ పనితీరు మరింత మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమశాఖ, అనుబంధ విభాగాల పనితీరుపై కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపియు, శిశుగృహ, స్వధార, ఒన్ స్టాప్ సెంటర్, లీగల్ సెల్ విభాగాల పనితీరు, సిబ్బంది విధులు, పెండిరగ్ కేసులు, ఇతర అంశాలను కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సిబ్బంది పనితీరు మెరుగుపడాలని, నిర్లిప్తతను విడనాడాలని సూచించారు. ప్రగతి తక్కువగా ఉంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతీవిభాగం మరింత చైతన్యం కావాల్సి ఉందని స్పష్టం చేశారు. ప్రతీ ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ప్రస్తుతం 4.87శాతంగా ఉన్న అతి తీవ్ర పోషకాహార లోపాన్ని, రెండు నెలల్లో సున్నాకు తీసుకురావాలని ఆదేశించారు. యాచకవృత్తిలో ఉన్న 19 మంది బాలలను గుర్తించి తల్లితండ్రులకు అప్పగించడం జరిగిందని చెప్పగా, వారు ప్రస్తుత పరిస్తితిపై తనకు రెండు రోజుల్లో నివేదికను సమర్పించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి బి.శాంతకుమారి, సిడిపిఓలు, ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## వరదబాధితులకు న్యాయవాదుల విరాళ సేకరణ



**అక్షర విజేత విజయనగరం ప్రతినిధి:** విజయవాడ వరద బాధితుల సహాయార్థం విజయనగరం జిల్లా కోర్టు ఆవరణలో జన విజ్ఞాన వేదిక,ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. పలువురు న్యాయవాదులు స్వచ్ఛందంగా వరద బాధితులకు విరాళాలను అందజేశారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి,న్యాయవాది డాక్టర్ పైల రమేష్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ విరాళాల సేకరణ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నగర అధ్యక్షుడు షిణగం శివాజీ, ప్రధాన కార్యదర్శి పి. షణ్ముఖరావు,జిల్లా శాఖ సభ్యులు సీరాపు శ్రీనివాసరావు,ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం నాయకులు, ఆర్ఎంపి వైద్యుడు దివాకర్, రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ తమన్న శెట్టి,విజయనగరం బార్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు దామోదర్,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు జి.సత్యం,న్యాయవాదులు చందక చిన్ని ప్రభాకర్,కరణం సూర్యతేజ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు శరీర దృఢత్వానికి మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

## ఎంపీపీ కేవీకే దుర్గారావు

## నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలను ప్రారంభం





**అక్షర విజేత దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గ దేవరపల్లి మండలం దేవరపల్లి అంబటి సత్యనారాయణ రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో. బుధవారం నాడు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలను. ఎంపీపీ కేవీకే దుర్గారావు ప్రారంభించారు. విద్యతో పాటుగా క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మండలం స్థాయిలో ఎంపికైన క్రీడాకారు నియోజకవర్గ స్థాయిలో తమ ప్రతిభను చూపి. వారు చదువుతున్న పాఠశాలలకు నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. క్రీడల్లో రాణిస్తే క్రీడాకోటాలో ఉద్యోగాలు లభిస్తాయని క్రీడాకారులు తాము ఆడే క్రీడలపై ఆసక్తి పెంచుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కడిమి వీర కుమారి,వైస్ ఎంపీపీ సాదే సుబ్బారావు , ఎన్డీఏ కూటమి నాయకులు డి సువర్ణ రాజు, సుంకర దుర్గారావు, యాగంటి వెంకటేశ్వరరావు, ఉప్పులూరు రాంబాబు, నందిన బుల్లి రాజు, మాజీ ఎంపీటీసీ కే రాజు, వైసీపీ నాయకులు పి.రాంగోపాల్, జనసేన నాయకులు, కంబాల సత్తిబాబు, చప్పటి శివ నాగ ప్రసాద్, మాధవరపు వెంకటేశ్వరరావు, వీర మహిళ కవల సీతారత్న సూర్యకుమారి, ,ఎంఈఓ. ఎం తిరుమల దాసు, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు బి శ్రీలక్ష్మి, రామన్నపాలెం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పేరం రవీంద్రనాథ్, ఫిజికల్ డైరెక్టర్ ఓరుగంటి నాగరాజు, పి ఈ టి లు, నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ పార్టీకి పలువురు గుడ్‌బై

**అక్షర విజేత విజయనగరం ప్రతినిధి:**

జిల్లాలో మొదట కాంగ్రెస్ పార్టీలో ఉండి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణాంతరం వైఎస్ఆర్పార్టీలో చేరి...రెండు సమయాల్లోనూ అనేక పదవుల్లో వెలగబెట్టి క్రియాశీలకంగా వ్యవహరించిన వైఎస్ఆర్సిపి నాయకులు ఆ పార్టీని వీడి జనసేనలో సభ్యత్వం తీసుకుంటున్నారు. ఒకప్పుడు జిల్లాలో చక్రం తిప్పిన ప్రస్తుత జెడ్పీచైర్మన్ (వైసిపి) మజ్జి శ్రీనివాసరావు, మాజీ మంత్రి , ప్రస్తుత ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మాటలని కూడా తోసిరాజని నాయకులు జనసేన వైపు పరుగులు తీస్తున్నారు. ముఖ్యంగా నెల్లిమర్ల మండలంలో చనుమోలు వెంకటరమణ ఒకప్పటి డిసిసిబి వైస్‌చైర్మన్, ఏఎంసి చైర్మన్ వైకాపాను వీడి నెల్లిమర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే లోకం మాధవి సమక్షంలో జనసేనలోకి వచ్చారు. దాంతో నెల్లిమర్ల మండలోని సర్పంచులు, ఇతర ద్వితీయశ్రేణి నాయకులు కూడా అదేబాట పట్టారు. దానికి కారణం జగన్ హయాంలో కొందరు పదవిలో ఉన్నా కూడా వారికి పవర్‌లేకుండా పోయింది. ఇక ఇసుక మాఫియా, సెటిల్‌మెంట్ వ్యవహారాల్లో ఆరితేరిన చిన్నశ్రీను తమ మాటను కాదని తనకు కావలసిన వాళ్ళకు న్యాయం చేస్తున్నారన్న ఆరోపణ బలంగా వినిపించింది. అలాగే ఆనాటి ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు స్వయాన చిన్నశ్రీను బంధువు కావడంతో, తాను ఆడిరదే ఆటగా సాగింది. దాంతో విసుగెత్తిన నాయకశ్రేణులు ఎన్నికల్లోనే తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తూ భారీమెజార్టీతో లోకం మాధవిని గెలిపించారు. అయినా ఇంతవరకు రాష్ట్ర అధిష్టానం కానీ, జిల్లా నాయకత్వం కానీ సమీక్ష చేయకుండా నిర్లక్ష్యం వహించడంతో జనసేనలోకి ఒక్కక్కరు జారు కుంటున్నారు. ద్వితీయ శ్రేణి నాయకులు పల్లె తిరుపతిరావు కూడా వైసిపి వీడి బుధవారం జనసేనలో చేరారు.ఇక వలసలు చాలా ఎక్కువ స్థాయిలో ఉంటాయని హెచ్చరించారు.





దాదాపుగా వైసిపికి కార్యాలయంలో ఖాళీ కుర్చీలు తప్ప ఇంకేం దర్శనం కావని స్పష్టంచేస్తున్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలిఎంపీపీ కేవీకే దుర్గారావు

## విద్యార్థుల చేమా రా ధన్ రన్

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం. దేవరపల్లి అంబటి సత్యనారాయణ రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా స్కూల్ విద్యార్థులు చే మారథాన్ రన్ కార్యక్రమాన్ని ఎంపీపీ కేవీకే దుర్గారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కేవీకే. దుర్గారావు మాట్లాడుతూ. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటుగా. తమపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కి వీర కుమారి. వైస్ ఎంపీపీ ఎస్ సుబ్బారావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డి సువర్ణ రాజు , తెలుగుదేశం నాయకులు సుంకర దుర్గారావు, ఉప్పులూరు రామారావు, యాగంటి వెంకటేశ్వరరావు, వైసిపి నేతలు, కే రాజు, పి. రాంగోపాల్ జనసేన నాయకులు కే సత్తిబాబు, చప్పటి శివ నాగ ప్రసాద్, పసుపులేటి ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు బి శ్రీలక్ష్మి, పి రవీంద్రనాథ్, పంచాయతీ కార్యదర్శి నిట్టా రవి కిషోర్ ,హరిబాబు ,సచివాల సిబ్బంది, పంచాయతీ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# ప్రతి ఒక్కరికీ శాస్త్రీయ విజ్ఞానం అవసరం

**అక్షర విజేత,ప్యాపిలి:**

విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం,శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించే ఉద్దేశ్యంతో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు ఈ సంవత్సరం కూడా జరగనున్నాయని కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జనవిజ్ఞాన వేదిక నాయకులు నరసింహారెడ్డి కోరారు. జలదుర్గం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు మధ్యాహ్న భోజన విరామ సమయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి కుమార్ చేతుల మీదుగా చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీల గోడ పత్రికలు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే మూఢ నమ్మకాలను విడనాడేలా ప్రోత్సహించాలని అన్నారు. శాస్త్రీయ అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పాఠశాల స్థాయిలో,మండల స్థాయిలో,జిల్లా స్థాయిలో,రాష్ట్ర స్థాయిలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ సంవత్సరం పాఠశాల స్థాయిలో సెప్టెంబర్ 25 వ తేదీన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించడం జరుగుతున్నదని కావున మండలంలో ఉన్న 13 ఉన్నత పాఠశాలలలో చదువుతున్న 8,9,10 తరగతుల విద్యార్థులు పాఠశాల స్థాయిలో నిర్వహించే పోటీలలో పాల్గొనేలా కృషి చేయాలని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధు,నీలోఫర్,శివ శంకర్,రామ పుల్లారెడ్డి, పక్కిరయ్య,మురళీమోహన్,పురంధర్,గురుస్వామి,షబానా,మహేశ్వరి,వెంకట సుబ్బమ్మ,స్వాతి,సౌభాగ్యవతి తదితరులు పాల్గొన్నారు.



# డిగ్రీ కళాశాలలో పరిసరాల పరిశుభ్రత.

**అక్షర విజేత అరకులోయ.**

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో బుధవారం బుధవారం పరిసరాల పరిశుభ్రపరిచే కార్యక్రమం ముమ్మరంగా జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన పిలుపుమేరకు స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ ఆదేశాల మేరకు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులు స్వచ్ఛ పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. కళాశాల ఆవరణలో పేరుకుపోయిన తుప్పలను పిచ్చి మొక్కలను చెత్తాచెదారాలను తొలగించి కళాశాల ప్రాంగణాన్ని అత్యంత సుందరీకారంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో ఎటువంటి ప్రాణాంతక వ్యాధులు దరి చేరవని అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని ఆయన అన్నారు. ఈ ఒక్క రోజే కాకుండా ప్రతిరోజు పరిసరాల పరిశుభ్రత కోసం విద్యార్థిని విద్యార్థులు కొద్ది సమయం కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే సెలవు దినాలలో గ్రామాలకు వెళ్ళినప్పుడు గ్రామాల పరిశుభ్రతపై కూడా విద్యార్థిని విద్యార్థులు దృష్టి సారించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుష్పరాజు,ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ కొండబాబు, అధ్యాపకులు గణేష్,సుందారి రాణి,రాజు, అప్పారావు,కామేశ్వరరావు, సొంబాబు, అంబికా, భవాని, దొన్ను, విద్యార్థిని విద్యార్థులు పాల్గోన్నారు.




# ప్రత్తిపాటి నారాయణమ్మకు ఆత్మ శాంతి చేకూరాలని దైవజనుల ప్రార్థనలు

**అక్షర విజేత చిలకలూరిపేట**మాజీ మంత్రివర్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి శ్రీమతి ప్రత్తిపాటి నారాయణమ్మ కి ఆత్మ శాంతి చేకూరాలని దైవ జనులు ప్రత్తిపాటి పుల్లారావు నివాసం వద్ద బుధవారం సాయంత్రం ఆరాధన కుడికలకు ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్ నందమూరి కృష్టాఫర్ మరియు నియోజకవర్గంలోని పలు చర్చీలకు చెందిన దైవజనులు ఈ శాంతి ప్రార్థనలలో పాల్గొనడం జరిగింది.



# ప్రభుత్వంలో జిసిసికి పూర్వవైభవం వచ్చేనా...!










**అక్షర విజేత అరకులోయ.**
అరకులోయ కొన్ని సంవత్సరాల క్రితం దేదీపమాన్యంగా ఓ వెలుగు వెలిగిన గిరిజన సహకార సంస్థ నేడు పాలకులు పట్టించుకోక అధికారుల నిర్లక్ష్యంతో అచేతన స్థితికి చేరిపోయిందని గిరిజనులు చెప్పుకుంటున్నారు.గిరిజన సహకార సంస్థ అంటే గిరిజనులకు అన్ని విధాలుగా సహకారం అందించే సంస్థగా ఉండాలి. ఒకప్పుడు మాత్రం పేరుకు తగినట్లు గిరిజనులకు అనేక విధాలుగా సహకారం అందించి గిరిజన సహకార సంస్థ తన సార్ధకతను నిలబెట్టుకునేది. అయితే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజన సహకార సంస్థ పూర్తిగా నిర్వీర్యం అయిందని చెప్పవచ్చు. 1999లో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిసిసి ఓ వెలుగు వెలిగిన విషయాన్ని గిరిజనులు ఎప్పటికప్పుడు చర్చించు కుంటుంటారు.2009 నుంచి జిసిసి పతనం ప్రారంభమైందని చెప్పక తప్పదు.అప్పట్లో గిరిజనులు సేకరించే అటవీ వ్యవసాయ ఉత్పత్తులను జిసిసి కొనుగోలు చేసేది.చింతపండు, అడ్డాకులు,నల్ల జీడిపిక్కలు,తేనె, ఇలా అనేక వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసి గిరిజనులకు సహకారం అందించి గిరిజన సహకార సంస్థ పేరుకు తగినట్లుగా సార్ధకతను నిలబెట్టుకునేది.అయితే కాలక్రమేన అధికారుల నిర్లక్ష్యం పాలకుల వైఫల్యంతో గిరిజన సహకార సంస్థ గిరిజన ఆశయాలను లక్ష్యాలకు తూట్లు పొడిచిందని ఈ ప్రాంత గిరిజనులు ఎప్పటికప్పుడు విచారం వ్యక్తం చేస్తూనే ఉన్నారు.జిసిసి నిర్వీర్యం కావడంతో తాము సేకరించిన పండించిన అటవీ వ్యవసాయ ఉత్పత్తులను దళారులకు అమ్ముతూ నష్టాల ఊబిలో ఆదివాసులు కూరుకు పోతున్నారు.నెలనెల వేలాది రూపాయల్లో జీతాలు తీసుకుంటున్న జిసిసి అధికారులు తమ కెందుకులే తమ జీవితాలు తమకి వస్తున్నాయని దీమతో గిరిజనుల సహకారాన్ని పూర్తిగా పక్కన పెట్టారని చెప్పక తప్పదు. 1999 నుండి 2004 వరకు జిసిసి ఓ వెలుగు వెలగగా 2004 నుండి ఆ వెలుగు మసగబారిపోయింది. మళ్లీ ఆ వెలుగు 2014లో చిగురించింది అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిసిసి పూర్తిగా నిర్వీర్యం అయింది.కేవలం కుర్చీలకే పరిమితమై జిసిసి అధికారులు సిబ్బంది గిరిజన సంక్షేమాన్ని విస్మరించారు. చింతపండు,మిరియాలు అడ్డాకులు ఇతర వ్యవసాయ అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేయడం పూర్తిగా మరచిపోయారు.దీంతో గిరిజనులు దళారుల బారిన పడి వారు నచ్చిన ధరకి ఇచ్చి నష్టపోక తప్పలేదు.అయితే ఇటీవల కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడంతో ఈ ప్రభుత్వంలో తమ తలరాతలు మారి జిసిసికి పూర్వవైభవం వస్తుందన్న నమ్మకాన్ని గిరిజన ప్రాంత ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.కూటమి ప్రభుత్వములో గిరిజనులకు సహకారం అందించే విధంగా గిరిజన సహకార సంస్థను పునర్జీవనం కల్పించి అప్పటిలాగే పూర్వ వైభవం కల్పిస్తే గిరిజనులు అంతా ఆనందంగా సంతోషంగా తమ అటవీ వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించి లబ్ధి పొందగలుగుతారని ఈ ప్రాంత గిరిజన సంఘాల నాయకులు, ప్రజాసంఘాల సభ్యులు,పలు రాజకీయ పక్షాల ప్రతినిధులు పేర్కొంటున్నారు. ఆ దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకొని జిసిసికి పూర్వవైభవం వచ్చేలా కృషి చేయాలని అలాగే గిరిజనులు పండించి సేకరించే వ్యవసాయ ఉత్పత్తులను అటవీ వ్యవసాయ ఉత్పత్తులను గిట్టుబాటు ధరలతో కొనుగోలు చేసి ఆదివాసుల అభివృద్ధికి కృషి చేయాలని ఈ ప్రాంత గిరిజనులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గిరిజన గ్రామాలకు రహదారి నిర్మాణం చేపట్టాలి. ఆదివాసి గిరిజనులు డిమాండ్.

**అక్షర విజేత అరకులోయ.**
అరకులోయ అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలంలోని బస్కి పంచాయితీ పరిధిలోకి వచ్చే గొందన, పిరిపోదేర్ గ్రామాలకు రహదారి సౌకర్యం మెరుగుపరచాలని ఆయా గ్రామాలకు చెందిన గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. బుధవారం వారు అద్వాన్న రహదారినీ కొంతవరకు తమ శ్రమదానంతో చదును చేశారు. అంతే ప్రభుత్వం తమ గ్రామాలకు రహదారి సదుపాయం కల్పించాలని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా విలేకరుల వద్ద తమ కష్టాలను ఏకరూవ పెట్టారు. గొందన పిరిపోదారు గ్రామాలకు రహదారి నిర్మాణం లేకపోవడంతో ప్రయాణం సాగించడానికి అష్ట కష్టాలు పడుతున్నామని అనేక నష్టాలు అనుభవిస్తున్నామని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు గ్రామాలకు సరైన రహదారి నిర్మాణం లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో నరకయాతన పడవలసి వస్తుందని గ్రామస్తులు గగ్గోలు పెడుతున్నారు. అనేక సందర్భాలలో గర్భిణీ స్త్రీలను, అత్యవసర రోగులను డోలి మోతల సహాయంతో ఆసుపత్రులకు తరలించవలసిన దయనీయ పరిస్థితులు నెలకొంటున్నయని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఉన్నత అధికారులు స్పందించి గొందన,పిరిపాదొర్ గ్రామాలకు రహదారి నిర్మాణాన్ని మెరుగుపరచి గిరిజనుల కష్టాలను



తొలగించాలని ఆయా గ్రామాల గిరిజనులు విజ్ఞప్తి చేస్తున్నారు.లేని పక్షంలో మండల కార్యాలయాల ఎదుట ఆందోలన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరిస్తున్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా తమ గ్రామాల రహదారి కష్టాలు గట్టెకుతాయన్న ఆశాభావంతో ఉన్నామని గిరిజనలు ఆకాంక్షించారు.

## ఎస్సీ కులానికి చెందిన వ్యక్తిపై దాడి చేసిన వెంటనే కఠినంగా శిక్షించాలి...

## ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు సోడదాసి గంగయ్య డిమాండ్...

**అక్షరవిజేత,భీమవరం:** పశ్చిమగోదావరి జిల్లా మండ లం జువ్వలపాలెం గ్రామంలో సోమవారం రాత్రి, కొంతమంది క్షత్రియ కులానికి చెందిన వారు కాళ్ళకూరు గ్రామానికి చెందిన ఈదా యాకోబు జువ్వల పాలెం గ్రామానికి చెందిన భార్గవ రెస్టారెంట్ లో వంట మేస్త్రి గా పనిచేస్తున్నాడు పని ముగించుకుని వెళుతున్న ఈదా యాకోబు అనే వ్యక్తిని అడ్డగించి కొట్టి కులం పేరుతో దూషించటం జరిగింది .ఇది తెలుసుకున్న చుట్టు ప్రక్కల గ్రామస్తులు పెద్ద ఎత్తున వచ్చి జువ్వలపాలెం గ్రామంలో రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు.పశ్చిమగోదావరి జిల్లా ఎఎస్పీ, డిఎస్పి సీఐలు, ఎస్సైలు వచ్చారు.మాకు న్యాయం చేయాలని ధర్నాలో పాల్గొన్న వ్యక్తులు నినాదాలు చేశారు.ఈ సంఘటనను తెలుసుకున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు సోడదాసి గంగయ్య వచ్చి డిఎస్పీతో మాట్లాడి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును అప్పటికప్పుడు నమోదు చేయించడం జరిగింది. ఎస్సీ కులానికి చెందిన వ్యక్తిపై దాడి చేసిన వారందరినీ చట్టప్రకారం చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీలకు ఏ అన్యాయం జరిగినా చూస్తూ ఊరుకో బోమని హెచ్చరించారు.




## మానవత్వం దాతృత్వం చాటుకున్న పాత ఇనుము వ్యాపారస్తులు...

### మేము సైతం అంటూ రెండు లక్షల ఒక వెయ్యి వరద బాధితులకు

### అభినందించిన భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు

**అక్షరవిజేత,భీమవరం:**
విజయవాడ వరద బాధితు లను ఆదుకునేందుకు మానవ త్వంతో దాతలు ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనే యులు (అంజిబాబు) అన్నా రు. ఎమ్మెల్యే నివాసంలో విజయవాడ బాధితులకు సహాయార్థం భీమవరం పాత ఇనుమ వ్యాపారస్తుల సంఘం సభ్యులు రూ 2,01,000 లను ఎమ్మెల్యే అంజిబాబుకు అందించారు. దాతలందిస్తున్న సహకారం ఎంతో విలువైనదని దాతలను అభినందించారు. పాత ఇనుమ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు బొమ్మిడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి గంటా త్రిమూర్తులు మాట్లాడు తూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ముందు కు రావాలని అన్నారు. కార్యక్ర మంలో సంఘం గౌరవాధ్య క్షులు గోలగని సత్యనారయణ, వైస్ ప్రెసిడెంట్ దువ్వా లోకేష్, సభ్యులు గోలగని నరసిం హారావు, బొమ్మిడి ప్రసాద్, బోడపాటి సతీష్, బోడపాటి వినయ్, పీ కృష్ణ, మండ సత్యనారాయణ మూర్తి, ఎస్ భాస్కర్ రాజు, వైదా సతీష్, మెరుగు శ్రీనివాస్, టీడీపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వర్రావు, ఆకుల కృష్ణ, తోట వెంకటేశ్వ రరావు తదితరులు పాల్గొన్నారు.ది



## ఉమ్మడి గుంటూరు జిల్లా అండర్ 17 బాల బాలికల ఫుట్బాల్ జిల్లా జట్ల ఎంపికలు

**అక్షర విజేత ఉమ్మడి గుంటూరు జిల్లా**
స్థానిక కోడెల శివప్రసాదరావు స్టేడియం నందు పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఎంపికలకు ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని వివిధ పాఠశాలల నుంచి బాలుర విభాగంలో 170 మంది బాలికల విభాగంలో 90 మంది హాజరయ్యారు ఎంపికల ప్రక్రియలను పలనాడు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎన్ సురేష్ కుమార్ పర్యవేక్షించారు ఎంపికైన క్రీడాకారులు ఈనెల చివర్లో వినుకొండ లో జరిగే రాష్ట్రస్థాయి 68వ స్కూల్ గేమ్స్ పోటీలలో జిల్లా తరపున ప్రాతినిధ్య వహిస్తారని పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి యన్.సురేష్ కుమార్ తెలిపారు.ఎంపికల కార్యక్రమంలో గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎం. రవి మాజీ స్కూల్ గేమ్స్ వై.వి. చిరంజీవి రావు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.జిల్లా జట్టు వివరాలుద.





## ఎస్ ఆర్ కే ఆర్ లో ఘనంగా గణేష్ నిమజ్జనం...

**అక్షరవిజేత,భీమవరం :**
స్థానిక ఎస్.ఆర్.కె.ఆర్ ఇంజ నీరింగ్ కళాశాలలో గణేష్ నిమజ్జనం వేలాది మంది విద్యార్థినీ విద్యార్థులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 11 రోజులు పాటు పూజలను అందుకున్న ప్రసాదం లడ్డు వేలంలో 27 వేల రూపాయలకు కంప్యూ టర్ సైన్స్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధ్యాపక బృందం దక్కించుకున్నారు. నిమజ్జనం మహోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల నృత్యా లు చేస్తూ బాణాసంచా కాల్పుల నడుమ జై జై జై గణేశా అంటూ విద్యార్థులు ముందుకు సాగుతూ కళాశాల ప్రాంగణమంతా చుట్టు తిప్పి ప్రాంగణంలో ఉన్న చెరువులో గణనాధుని నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కేవీ మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ విద్యార్థులు ఆధ్యాత్మిక భావనతో గణనా ధునికి పూజలు జరిపి ఆనందో త్సాహాల మధ్య గణేష్ నిమజ్జనం చేసి తమ భక్తిని చాటుకున్నారని పేర్కొన్నారు., ఆ గణనాధుని ఆశీస్సులతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించేందుకు కళాశాల యాజమాన్యం కూడా సహకరించటం పట్ల కృతజ్ఞతలు చెప్పారు. 11 రోజుల పాటు నిర్విఘ్నంగా పూజా కార్యక్రమాల్ని నిర్వహించడంలో కళాశాల టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ చేసిన కృషి అభినందనీ యమన్నారు.



# డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం, విష జ్వరాలతో ప్రజలు విలవిల దేవరంపాడులో పడకేసిన పారిశుద్ధ్యం

**అక్షర విజేత, దేవరంపాడు**

పల్నాడు జిల్లా,రాజుపాలెం మండలం,దేవరంపాడు గ్రామంలో నిలిచిన డ్రైనేజీ వ్యవస్థ, విష జ్వరాలు బారిన పడుతున్న గ్రామ ప్రజలు. వివరాల ప్రకారం దేవరంపాడు గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అద్వానంగా ఉండటంవల్ల మురుగునీటి పారుదల లేక, నివాసాల మధ్య డ్రైనేజీ నీరు నిల్వ ఉండి ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు.మురుగు నీటి పారుదలకు ఇప్పటివరకు కనీసం కాలువలు లేక పోవటం వలన కొంత మంది ఇళ్ల ముందు గుంతలు తీసి మురుగు వదులుతున్నారు,మురుగు నీటితో గుంతలు నిండి రోడ్లపై మురుగు పారుతున్నది, కొన్ని చోట్ల మురుగు కదలకుండా ఉండడం వలన దుర్వాసన వెదజల్లుతూ ఈగలు,దోమలు,కొత్త వైరస్ లకు నిలయంగా మారినాయి.కొన్నిచోట్ల పశువుల కొట్టాల నుండి వచ్చే వ్యర్థాలు కాలువలు లేకపోవడం వల్ల రోడ్ల మీదే ప్రవహిస్తూ ప్రజల రాకపోకలకు ఆటంకంగా మారాయి.వర్షం వచ్చిందంటే చాలు వర్షపు నీరు, మురుగునీరు కలిసి రోడ్లమీద ప్రవహిస్తూ రోడ్లు అద్వానంగా ఉంటున్నాయి. గత ప్రభుత్వంలో ఎక్కడ అభివృద్ధి కనిపించలేదు,కనీసం మురుగునీటిపారుదల కోసం కాలువలు నిర్మించలేదు, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నవ్యాంధ్ర తొలి శాసన సభాపతి డాక్టర్ కోడెల శివ ప్రసాద్ రావు గ్రామం ఉన్న రోడ్లు అన్నీ సిమెంటు రోడ్లుగా మార్చి గ్రామ అభివృద్ధికి బాటలు వేశారు.నాడు గ్రామంలో రోడ్లు అన్నీ అద్దంగా తీర్చిదిద్దారు. అలాంటి రోడ్లు నేడు మురికి కుంటలుగా మారాయి. మురుగు నీటి పారుదల లేకపోవడం వలన ఎక్కడికి అక్కడ ఇళ్ల మధ్యలో మురుగునీరు నిల్వఉండి దోమలకు ఆవాసంగా మారాయి. దోమల ప్రభావం వల్ల గ్రామంలో ప్రజలు విష జ్వరాలు అయినా డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, చికెన్ గున్యా వివిధ రకాల వ్యాధుల బారిన పడి అనారోగ్యం పాలవుతూ ఉన్నారు.ఇలాంటి క్రమంలో పేద వర్గాల వారి పరిస్థితి అధ్వానంగా ఉంది.దినసరి కూలీలు పని చేసుకోలేని పరిస్థితులు ఏర్పడి కొంతమంది మంచాలకే పరిమితమై వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.మురుగు నీటి పారుదల లేకున్న చోట,నీరు నిల్వ ఉన్న చోట వైద్య ఆరోగ్య శాఖ బ్లీచింగ్ పౌడర్ చల్లిన ప్రయోజనం కనిపించడం లేదు, మెడికల్ క్యాంపులు పెట్టిన విష జ్వరాలు ఆగటం లేదు.సమస్యకు పరిష్కారం ముందు మురుగునీరు ప్రజల నివాసాల మధ్య నిల్వ ఉండకూండ చర్యలు తీసుకోవాలి. మురుగనీరు బయటకు పంపించకుండా తాత్కాలికంగా ఎన్ని చర్యలు తీసుకున్న పారిశుద్ధ్యం పడకేస్తే అక్కడే విష జ్వరాలు, డెంగ్యూ,చికెన్ గునియా లాంటి వ్యాధులు ఎక్కువగా ప్రబలుతాయి. కాబట్టి ఇప్పటికైనా గ్రామంలో నూతనంగా వచ్చిన కూటమి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు,నాయకులు స్పందించి ప్రజలకు కనీస అవసరమైన డ్రైనేజీ వ్యవస్థ అనగా మురుగు కాలువలు నిర్మాణం చేసి,మురుగు నీరు ఊరు బయటకు పోయేలా చర్యలు తీసుకోవాలని, గ్రామ ప్రజలు అనారోగ్యం పాలు కాకుండా, పేద కుటుంబాలు ఆర్థికంగా చితికి







పోకుండా,వాళ్ళకుటుంబాలు రోడ్డున పడకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఎన్డీఏ 100 రోజుల పాలనపై ప్రజల్లోకి... తోట సీతారామలక్ష్మి...

**అక్షరవిజేత,భీమవరం:**

ఎన్డీఏ కూటమి వంద రోజుల పాలనపై ప్రజలలోకి వెళ్లేందుకు వారం రోజుల కార్యక్రమా ప్రణాళికను ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధం చేస్తున్నారని టిడిపి రాష్ట్ర పాలిట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇంచార్జ్ తోట సీతారామలక్ష్మి తెలిపారు. భీమవరం నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో పట్టణ మండలాల కమిటీల అధ్యక్ష కార్యదర్శులతో మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా భీమవరంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో మంగళవారం జరిగిన నియోజకవర్గల ఇన్చార్జిల సమావేశంలో ఎన్డీఏ కూటమి ఏర్పడి 100 రోజులలో పూర్తిచేసిన హామీలు అభివృద్ధి త్వరలో అమలు చేయవలసిన కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు రాష్ట్రవ్యాప్త కార్యక్రమాల నిర్వహణ గురించి చంద్రబాబు తెలిపారని నియోజకవర్గాలలో పార్టీ స్థితిగతులు ఎన్డీఏ కూటమి నాయకులతో సమన్వయం, సభ్యత్వ సేకరణ మొదలగు అంశాలు చర్చించారని తెలిపారు.100 రోజుల పాలనపై నియోజకవర్గంలోని బిజెపి జనసేన నాయకులతో కలిసి ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు.తోట సీతారామలక్ష్మి జన్మదినం రోజున అందుబాటులో లేనందున సమావేశనికి ముందుగా సీతారామలక్ష్మిచే పుట్టినరోజు కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈసమావేశంలో వీరవాసరం మండల అధ్యక్ష కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్ వీరవల్లి శ్రీనివాస్ భీమవరం మండల పార్టీ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు రేవు వెంకన్న కవూరు పృథ్వీశంకర్ భీమవరం పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు భీమవరం మండల ఐటీడీపీ అధ్యక్షుడు బొడ్డు మోహన్ టిడిపి నాయకులు పామర్తి వెంకటరామయ్య బొల్లా రాంబాబు నేదునూరి గంగాధర్ చల్లబోయిన గోవింద్ పాల వెంకటరామకృష్ణ పడమట సోమేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.







# క్రీడలు నాయకత్వాన్ని పెంపొందిస్తాయి: తాసిల్దార్ మహమ్మద్ హుస్సేన్

**అక్షర విజేత చిలకలూరిపేట**

చిలకలూరిపేట: క్రీడలు నాయకత్వాన్ని పెం పొందిస్తాయని చిలకలూరిపేట తాసిల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ అన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థ ఏ ఎం జి ఉన్నత పాఠశాలలో ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సెలక్షన్స్ కోసం అండర్ 17, 14 విభాగాల్లో బాలబాలికలకు జూడో పోటీలు బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా పోటీలను ప్రారంభించిన తాసిల్దార్ మహమ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై చిన్ననాటి నుండే దృష్టి పెట్టాలన్నారు. క్రీడలు శరీర ధారుధ్యాన్ని ,మానసిక ఉల్లాసాన్ని కలుగజేస్తాయని వివరించారు. ఏ ఎం జి డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు వ్యక్తిత్వాన్ని, నైపుణ్యతని పెంపొందించుకోవాలన్నారు . జూడో, మార్షల్ ఆర్ట్స్ లాంటి క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు క్రమశిక్షణ చాలా ముఖ్యమని సూచించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి కరీముల్లా మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులకు ఉద్యోగాల్లో రెండు శాతం రిజర్వేషన్ గా ఇచ్చేందుకు



ప్రభుత్వాలు సిద్ధపడుతున్నాయన్నారు. ఈ సందర్భంగా ఈ పోటీల్లో గుంటూరు, పల్నాడు , బాపట్ల జిల్లాలో చెందిన 130 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నూతక్కి రవి, షేకు ఖాసిం బుడే, శివరామకృష్ణ, దుర్గ, పిడి ఇమాన్యుల్ రాజ్, శ్రీనివాసరావు , సాయిరాం, సతీష్, ఎం వి సుబ్బారావు, రాజు తదితరులు పాల్గొన్నారు

# రోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు: కలెక్టర్

**అక్షర విజేత నర్సరావుపేట**

పల్నాడు: జిల్లా ఎన్టీఆర్ వైద్య సేవా పథకం క్రింద పని చేసే నెట్వర్క్ ఆసుపత్రులలో పేద రోగుల నుంచి డబ్బులు వసులు చేసినట్లు రుజువు ఐతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ పి. అరుణ్ బాబు హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్లో జిల్లా క్రమశిక్షణ సంఘం సమావేశం నిర్వహించారు. కొన్ని ఆసుపత్రులలో రోగనిర్ధారణ నిమిత్తం డా. ఎన్టీఆర్ వైద్య సేవ లబ్దిదారులైన రోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని అన్నారు.



# మాదిగల ఆత్మీయ ఆత్మగౌరవ సమ్మేళనం "ఛలో తెనాలి"

**కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాది రిజర్వేషన్ పోరాట సమితి "ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ పిలుపునిచ్చారు.'**

**అక్షర విజేత చిలకలూరిపేట** చిలకలూరిపేట టౌన్ : బుధవారం మధ్యాహ్నం చిలకలూరిపేట పట్టణంలోని ఎన్నార్టీ సెంటర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని పోస్టర్ను ఆవిష్కరించి అనంతరం మీడియాతో మాట్లాడారు. ఆగస్టు 1వ తేదీ భారత సుప్రీంకోర్టు వర్గీకరణను అమలు చేయాలని కోరుతూ తీర్పునివ్వటం పట్ల వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాల పాటు సుదీర్ఘ పోరాటాల ఫలితంగానే ఏబిసిడి వర్గీకరణ సాధ్యమైందన్నారు. సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా మాదిగల ఆత్మీయ ఆత్మగౌర సమ్మేళనం తెనాలి పట్టణంలో సెప్టెంబర్ 21వ తేదీ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు తెనాలి వ్యవసాయ మార్కెట్ యార్డు నందు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్గీకరణ రథసారథి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పాల్గొని భవిష్యత్తు కార్యాచరణ పై మాట్లాడటం జరుగుతుందని అన్నారు. కాబట్టి పల్నాడు జిల్లా నుంచి ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా పాల్గొనాలని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అసెంబ్లీలో వర్గీకరణ పై బిల్లు పెట్టి తక్షణమే వర్గీకరణ రాష్ట్రంలో అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా అధ్యక్షులు అద్దంకి బాబు మాదిగ, మహేంద్ర పల్నాడు జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు విజయసాగర్ మాదిగ,చిలకలూరిపేట నియోజకవర్గ అధ్యక్షులు కొండేపాగ క్రాంతి కుమార్ మాదిగ, ఎడ్లపాడు మండల అధ్యక్షులు కిరణ్ మాదిగ, నాదెండ్ల మండల అధ్యక్షులు కృష్ణ మాదిగ, చిలకలూరిపేట పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కేసనపల్లి కిషోర్ మాదిగ, నియోజకవర్గ మాజీ అధ్యక్షులు పల్లె పోగు చంటి మాదిగ, మహిళ నాయకురాలు మేరీ అక్క మాదిగ, అడ్వకేట్ అనిల్, బొంతా అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# చట్టసభల్లో బీసీలకు 33% రిజర్వేషన్లు పై హర్షం

# ఐదేళ్ల పాలనలో బీసీలకు ద్రోహం చేసిన జగన్

**కూటమి ప్రభుత్వంలోనే బీసీ అభ్యున్నతి**

**జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**




**అక్షర విజేత చిలకలూరిపేట**

చిలకలూరిపేట:రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చర్యలు తీసుకుంటుందని, పనిచేసే ప్రభుత్వానికి, మాటల ప్రభుత్వానికి తేడా ఇదేనని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ల అమలుకు రాష్ట్రప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. బీసీల్లోని 139 కులాలవారికి ప్రభుత్వలబ్ధి అందేలా 56 బీసీ కార్పొరేషన్లను పునర్ వ్యవస్థీకరించటం బీసీలు ఆర్థికంగా మరింత బలోపేతం అవ్వడానికి దోహదం చేస్తుందన్నారు. ఈ అన్ని కులాలకు న్యాయం చేయటానికి. చిన్నా పెద్దా అన్ని కులాలకు తగిన నిధులు ఇచ్చి వారిని ఆదుకోవటానికి. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా బీసీలకు సమ ప్రాతినిధ్యం కల్పించటానికి కూటమి ప్రభుత్వం సిద్దంగా ఉందని వెల్లడించారు.

# రాయలం గ్రామాన్ని మోడరన్ విలేజ్ గా అభివృద్ధి చేస్తాం...

## గత 5 ఏళ్లపాటు రాయలం గ్రామం అభివృద్ధికి నోచుకోలేదు...

## రూ 60 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అంజిబాబు...









**అక్షరవిజేత,భీమవరం** రాయలం గ్రామాన్ని మోడరన్ ప్రాంతంగా అభివృద్ధి చేస్తా మని, స్వచ్ఛమైన తాగునీ రును అందిస్తామని ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం నియోజకవర్గం రాయలంలో సుమారు రూ 60 లక్షలతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అంజిబాబు శంకుస్థాపన చేశారు. ముందుగా రూ 20 లక్షలతో సీసీ రోడ్డు, రూ 40 లక్షలతో మైక్రో పిల్టర్ లతో రెండు వాటర్ ట్యాంకుల ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ గత 5 ఏళ్లపాటు రాయలం గ్రామం అభివృద్ధికి నోచుకోలేదని, కూటమి హయంలోనే నెలరోజుల్లోనే అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని, రాయలం లోని శివారు ప్రాంతానికి కూడా మైక్రో పిల్టర్ లతో సుద్ధిచేసిన స్వచ్ఛమైన తాగునీరును అందిస్తామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ ప్రకారం రాయలం అభివృద్దే ద్యేయంగా పని చేస్తామని అన్నారు. ప్రతి వీధిని పరిశు భ్రంగా ఉంచుకోవాలని, రోడ్లపై చెత్త వేయకూడదని అన్నారు. రాయలం అంటే సమాజ సేవలో ముందు ఉంటుందని మరోసారి రుజువు చేసిందని ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు (అంజిబాబు) అన్నారు. అనంతరం రాయలం గ్రామ ప్రజలు విజయవాడ వరద బాధితుల సహాయార్థం రూ 5,00,116 లను ఎమ్మెల్యే అంజిబాబుకు అందించారు. కష్ట సమయంలో బాధితులను ఆదుకోవడానికి దాతలు స్పందించడం గొప్ప విశేషమని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనే యులు (అంజి బాబు) అన్నారు. కార్యక్రమంలో భీమవరం టౌన్ జనరల్ సెక్రటరీ పత్తి హరివర్ధన్,రాయలం ఇన్ ఛార్జ్ కోళ్ల రామచంద్రరావు (అబ్బు లు),టిడిపి ఎక్స్ ప్రెసిడెంట్ గుసిడి సూరిబాబు,యర్రం శెట్టి శివకృష్ణ, కోళ్ల సీతారా మయ్య, కోళ్ల ఫణి, కునా శ్రీనివాస్, వీరమల్లు శ్రీను, మెల్ల ప్రవీణ్, విజయ, ప్రవల్లిక, దారబత్తుల నాగ శ్రీనివాస్, కనకరాజు, టీడీపి రాష్ట్ర నాయకులు మెంటే పార్థసారధి కోళ్ల నాగేశ్వర్రావు, జనసేన పట్టణ అధ్యక్షుడు చెనమల్ల చంద్రశేఖర్, బండి రమేష్ కుమార్, గాదిరాజు సుబ్బ రాజు, కారుమూరి సత్యనా రాయణ మూర్తి, గౌతమ్, శ్రీవల్లి, జనసేన, టీడీపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మండలలో రైతులందరూ పంట నమోదు చేయించుకోవాలి.......

## వ్యవసాయ అధికారి చంద్రశేఖర్.

**అక్షర విజేత కోటనందూరు.**

కాకినాడ జిల్లా కోటనందూరు మండలం మండలంలో రైతులందరూ పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. మండలంలోని సూరపురాజుపేట , ఇండిగపల్లి గ్రామాలలో సేవ కేంద్రాలను వ్యవసాయ అధికారి బుధవారం సందర్శించి, ఈనెల 20వ తేదీతో రైతులకు ఈ-కేవైసీ పంట నమోదు కొరకు చివరి తేదీ.కావున మండలంలో పంటలు వేసిన ఏ ఏరైతేనే నా వెంటనే రైతు సేవ కేంద్రాలకు వెళ్లి నమో చేయించుకోవాలని,ఈ-కేవైసీ కూడా చేయించుకోవాలని వ్యవసాయ అధికారి తెలిపారు. మండలంలో వరి పంట మరియు ఉద్యాన పంటలలు15200 ఎకరాలు గాను9800 ఎకరాలకు మాత్రమే రైతులు ఈ కేవైసీ చేయించుకున్నారని, మిగిలిన రైతులందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పంట బీమా, ఇన్పుట్ సబ్సిడీ, ధాన్యం కొనుగోలు, పంట రుణాలు వంటి పథకాలు చదువుని చేసుకోన డానికి ఈ రైతు అందరూ ఈ-కే వైసి తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏ ఈ ఓ శివకుమారి , వ్యవసాయ శాఖ సహాయకులు శీను, భవాని రైతులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు దంపతులు స్వదేశానికి రాక.



**అక్షర విజేత ,గోకవరం.**

విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు, శ్రీమతి పద్మావతి దేవి గంగారత్నం గురువారం ఉదయం అమెరికా నుంచి స్వదేశమైన భారత్ కు తిరిగి వస్తున్నారు. గత నెల 26వ తేదీన అమెరికాలో ఉన్న ఆమె కుమార్తెల వద్దకు వారు వెళ్లారు. అక్కడ పర్యట నను విజయవంతంగా ముగించుకొని గురువారం హైద రాబాద్ చేరుకొని అక్కడ నుంచి గోకవరం గ్రామానికి కంబాల శ్రీనివాస రావు వస్తారు . ఆయనకు భారీ ర్యాలీతో ఘనంగా స్వాగతం పలకడానికి రామసేన సభ్యులు,ఆయన సిబ్బంది, అభిమానులు శ్రేయోభిలాషులు, ప్రజలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుడు కబందస్తాల నుండి తన ఆస్తిని కాపాడాలంటూ మహిళ ఆందోళన

**అక్షర విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి :**

ఏలేశ్వరం మండలంలోని పేరవరం గ్రామంలో మాజీ వైసీపీ నాయకుడు ప్రస్తుత సర్పంచ్ భర్త అయినా బేరి అరవింద్ కుమార్ కబంధ హస్తాల నుండి కోట్ల రూపాయలు విలువ చేసే తమ ఆస్తిని కాపాడాలంటూ బేరి రామ తులసి స్థానిక తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించింది. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్సీపీ నాయకుడు మాజీ సర్పంచ్,ప్రస్తుత సర్పంచ్ వరలక్ష్మి భర్త బేరి అరవింద కుమార్ తన కుటుంబానికి సంబంధించిన కోట్ల విలువైన ఆస్తుల్ని కబ్జా చేశాడని, కనీసం ఇంట్లో అడుగు పెట్టినా చంపుతానని బెదిరిస్తున్నాడని కన్నీటితో ఆవేదన వ్యక్తం చేసింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.పేరవరం గ్రామానికి చెందిన భేరి రామ తులసి అనే మహిళ భర్తమృతితో అన్ని భాద్యతలు తానై కుమారుడు, కుమార్త ను ,ఉపాధి కోసం ఇతర దేశాలకు పంపారు. తనభర్త, మరిది ఉమ్మడి ఆస్తులు పంచుకొని ఎవరి బ్రతుకులు వారు జీవనం సాగించారు. రామ తులసి పిల్లలు వద్ద కొన్నాళ్ళు గడిచిన తర్వాత సొంత ఇంటికి వచ్చేసరికి వైఎస్సార్సీపీ అధికారంలో ఉండగా మరిది భేరి అరవింద కుమార్ రూ 3 కోట్ల విలువైన ఆస్తుల్ని కబ్జా చేశాడు. తమ సొంత ఇంటికి కూడ వెళ్లకుండా రాళ్ళ దాడి చేస్తూ,చంపేస్తామని బెదిరిస్తూ..తెల్ల కాగితాలపై సంతకాలు చేయమంటూ వేధిస్తున్నాడని బాధితురాలు ఆవేదన వ్యక్తంచేశారు. కేసులు నాకు కొత్త కాదనీ దిక్కున్న చోట చెప్పుకో మంటున్నాదని బందువులుఆరోపిస్తున్నారు.వైఎస్ఆర్సీపీ నాయకుడు గతంలో ఓ గంజాయి కేసులో జైలు కెళ్ళి వచ్చాడని, ప్రస్తుతం బైలు పై తిరుగుతున్నాడని ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. తనకు తన కుటుంబానికి న్యాయం చేయాలని తాసిల్దార్ కార్యాలయం పోలీస్ స్టేషన్లోని ఫిర్యాదు చేసింది.



## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని, ప్రతి దినం ఎన్నో జీవితాల్లో ఆరోగ్య దీపాలను వెలిగిస్తున్నారు... జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...

**అక్షరవిజేత,భీమవరం:**

బుధవారం భీమవరం ఆదర్శ నగర్ లో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోటు కిట్స్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అల్లూరి వెంకట రాఘవరాజు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డిటిడిసి బాబు సుమారు రూ. 1.50 లక్షల విలువ కలిగిన 380 రెయిన్ కోట్ కిట్లను పారిశుద్ధ కార్మికులకు అందజేయు నిమిత్తం సమకూర్చడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు నడిచే దేవుళ్ళని కొనియాడారు. మన అందరి ఆరోగ్య బాధ్యతలు వారే మోస్తున్నారన్నారు. పరిశుభ్రతకు మన వంతు సహకారం అందిస్తేనే వారి కష్టాన్ని కొంతైనా తగ్గించ గలిగిన వారమవుతామ న్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయకుండా నిర్దేశించిన ప్రదేశాల్లోనే చెత్తను ఉంచాలని, అలాగే గృహాల్లోని చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందజే యాలన్నారు. మన ఇంటి తోపాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచేందుకు ఆలోచన చేయాలని, ఇంటిలో ని చెత్తను డ్రయిన్స్ లో వేయడం ఎక్కడపడితే అక్కడ వేయడం చేరాదన్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు అక్టోబర్ 2 వరకు జరుగుతాయని, మన ఆలోచనలో పరుశుభ్రతపై మార్పు రావాలని, అది నిరంతరం కొనసాగాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో అల్లూరి వెంకట రాఘవరాజు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డిటిడిసి బాబు, గౌరవ అధ్యక్షులు డాక్టర్ అల్లూరి వంశీకృష్ణ, ట్రస్ట్ మెంబర్ డాక్టర్ ప్రియాంక వర్మ, భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, మున్సిపల్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# యోగా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడుతుంది...

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...

అక్షరవిజేతబుధవారం భీమవరం ఆదర్శ్ కాలనీ నందు అల్లూరి వెంకట రాఘవరాజు చారిటబుల్ ట్రస్ట్ మరియు సాకారాత్మ ఫౌండేషన్ సంకల్ప సమాధి యోగ ఆధ్యాత్మిక ఆరోగ్య సేవా సంస్థ సిద్ధ ఆశ్రమం సంయుక్తంగా ప్రేమ్ నిరంతర గురూజీ డాక్టర్ నాన్న ఆధ్వర్యంలో సంకల్ప సమాధి యోగ కార్యక్రమమును జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జ్యోతి ప్రజ్వలచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ యోగాతో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని యోగా అభ్యాసనపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని అన్నారు. యోగాతో శారీరక శ్రమ మాత్రమే కాదని, శ్వాస వ్యాయామాలతో కూడుకొని మనుషులలో ఉన్నటువంటి ఒత్తిడిని ఆందోళనను తగ్గించి వారిని నిరాశ నిస్పృహల నుండి బయటకు తీసుకురావడానికి ఉపయోగపడుతుందన్నారు. క్రమం తప్పకుండా యోగా సాధన చేసి ఆరోగ్యమైన, ఆనందకరమైన జీవితాన్ని అనుభవించాలని అన్నారు. యోగాకు భారత ప్రధాని చాలా విశిష్టమైన స్థానాన్ని ఇస్తున్నారని పేర్కొన్నారు. అల్లూరి వెంకట రాఘవరాజు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 21 రోజులు పాటు జరిగే సంకల్ప సిద్ధి ఉచిత యోగ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ రోజుల్లో పెద్దవారు నుండి పిల్లల వరకు అనేక రకముల ఒత్తిడి కు గురి అవుతున్నారని దీని నుండి మనం మనల్ని కాపాడుకోవాలంటే యోగను ప్రతి ఒక్కరూ రోజువారి చర్యలో భాగంగా చేసుకోవాలని అన్నారు. ఇంతటి సంకల్ప సిద్ధి కార్యక్రమమును నిర్వహిస్తున్న అల్లూరి వెంకట రాఘవ రాజు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పి వి ఎస్ ఎస్ ఎన్ రాజు (డి టి డి సి బాబు)ను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఎమ్.ఎస్ సర్జికల్ ఆంకాలజి మరియు ట్రస్ట్ మెంబర్ డాక్టర్ అల్లూరి వంశీకృష్ణ, డెర్మటాలజీ ఎండి మరియు ట్రస్ట్ మెంబర్ డాక్టర్ ప్రియాంక వర్మ జిల్లా ప్రజలకు సేవ చేసే లక్ష్యంతో త్వరలో భీమవరంలో ప్రాక్టీస్ పెట్టాలనే ఉద్దేశంతో ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.ప్రేమ్ నిరంతర గురూజీ డాక్టర్ నాన్న యోగ విశిష్టతను వివరించగా, అల్లూరి వెంకట రాఘవ రాజు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పి వి ఎస్ ఎస్ ఎన్ రాజు (డి టి డి సి బాబు) ట్రస్ట్ ఏర్పాటు ఉద్దేశాన్ని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రేమ్ నిరంతర గురూజీ డాక్టర్ నాన్న, అల్లూరి వెంకట రాఘవ రాజు చారిటబుల్ ట్రస్ట్







చైర్మన్ డిటిడిసి బాబు, ట్రస్ట్ మెంబర్ డాక్టర్ అల్లూరి వంశీకృష్ణ, డాక్టర్ ప్రియాంక వర్మ, గ్లోబల్ సర్వీస్ కోఆర్డినేటర్ లైన్స్ ఇంటర్నేషనల్ సిహెచ్ కృష్ణంరాజు, గౌరవ అతిథులు కె.నరసింహారావు, కె.అలివేలు మంగతాయారు, అల్లూరి ప్రసాద్, పిఎస్ఎన్ రాజు, భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ ధాన్యం సేకరణకు జిల్లా యంత్రాంగం సన్నద్ధం...

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...

**అక్షరవిజేత,భీమవరం:**
ఖరీఫ్ ధాన్యం సేకరణకు జిల్లా యంత్రాంగం సన్నద్ధం అవుతుంది. దీనికి సంబంధించి మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి ప్రభుత్వం నిర్ణయించిన ధరలకురైతు సహాయ కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసే విధముగా బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా బుధవారం మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్లో మండల తాహసిల్దార్ ఎన్.వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ శాఖ అధికారి, ప్రియాంక అగ్రికల్చర్ సొసైటీలు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ముందుగానే గోనే సంచులను మిల్లర్ల నుండి సేకరించి అందుబాటులో ఉంచడం జరుగుతుందని అన్నారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యమును రైతు ఇష్ట ప్రకారమే వారు కోరుకున్న మిల్లులకు తీసుకు వెళ్లేలా ప్రభుత్వం నిర్ణయించిం దన్నారు. మండల తాహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి కమిటీలు, వీఆర్వో, అగ్రికల్చర్ డిజిటల్ అసిస్టెంట్ సమన్వయంతో కలిసి పని చేస్తారని చెప్పారు.



# ఖరీఫ్ ధాన్యం అమ్మకంలో రైతుకు నచ్చిన రైస్ మిల్లును ఎంపిక చేసుకునే

## అవకాశం కల్పించడం జరిగింది...జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.....

**అక్షరవిజేత,భీమవరం:**బుధవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్ళు సన్నద్ధతపై కమిటీ సభ్యులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖరీఫ్ ధాన్యం అమ్మడానికి రైతులకు వారికి నచ్చినటువంటి రైస్ మిల్లు ఎంపిక చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఏ రైతు కూడా తన పంటని కనీస మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకోవలసిన అవసరం లేదన్నారు. రైతు సహాయక కేంద్రాలు ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా కూడా పనిచేస్తాయని, రైతు సమక్షంలో వారి గ్రామంలోనే రైతు సహాయక కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు జరుగుతుందన్నారు. ఈ కేంద్రాల ద్వారా కనీస మద్దతు ధరకు రైతులు తమ ధాన్యమును విక్రయించు కోవచ్చునని తెలిపారు. ఖరీఫ్ సీజన్ 2024-25 కు గాను సాధారణ ధాన్యం రకమునకు ఒక క్వింటాల్ కు రూ. 2,300/-, గ్రేడ్ - %ూ% ధాన్యం రకమునకు ఒక క్వింటాల్ కు రూ.2,320/- గా కనీస మద్దతు ధరను ప్రభుత్వంచే నిర్ణయించడం జరిగిందన్నారు. భారత ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను అనుసరించి రైతు భరోసా కేంద్రాల వద్ద గల ధాన్యం కొనుగోలు సిబ్బంది 5 నాణ్యత ప్రమాణాల పరీక్షలను వ్యర్థ పదార్థాలు, రంగు మారమారిన, కుచిన్చుకు పోయిన, తక్కువ శ్రేణి గింజలు లేదా కేళీలు, తేమ పరీక్షలు నిర్వహించి, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేస్తారన్నారు. లేనిచో రైతులు తమ ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాలకు లోబడే విధంగా మెరుగుపరచి సిద్ధం చేసుకొవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం వారు నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను రైతులు గమనించాలన్నారు. ఇతర పదార్ధములు అంటే మట్టి, రాళ్ళు, ఇసుక మొదలగు వ్యర్థపదార్ధములు ఒక శాతం, గడ్డి. చెత్త, తప్ప, కలుపు విత్తనములు ఒక శాతం, చెడిపోయిన, రంగుమారిన మొలకెత్తిన, పురుగుతిన్న ధాన్యపు గింజలు 5 శాతం, పరిపక్వముకాని, ముడుచుకుపోయిన, వంకర తిరిగిన ధాన్యపు గింజలు 3 శాతం, ఏ గ్రేడ్ ధాన్యం కొనుగోలులో తక్కువ శ్రేణి ధాన్యపు గింజలు లేక కేళీలు 6 శాతం, తేమ లేక నిమ్ము 17 శాతం అత్యధిక పరిమితి విధించడం జరిగిందన్నారు. అలాగే ఒక వేళ గింజలు రంగు మారకుండా ఉన్నట్లయితే చెడిపోయిన, మొలకెత్తిన, పురుగుతిన్న ధాన్యపు గింజలు మొత్తం కలిపి 4% మించకూడదన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు త్వరితగతిన వారి ఖాతాలలో డబ్బులు నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు. ఒకవేళ రైతే గోనెసంచులు గాని హమాలీలు గాని రవాణా ఏర్పాట్లు గాని చేసుకుంటే, ప్రభుత్వ లెక్కల ప్రకారం ఆ పైకము నేరుగా రైతు ఖాతాలోకి ధాన్యం సొమ్ముతో సహా త్వరితగతిన చెల్లించబడుతుందన్నారు. ఈ-పంట నందు నమోదు చేసుకొని ఈకేవైసి పూర్తి చేసుకున్న రైతులు తమ ధాన్యమును విక్రయించుటకు సిద్ధమైన రైతుల వద్ద నుండి మాత్రమే ధాన్యము కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతు సేవా కేంద్రం నందు గల టెక్నికల్ సిబ్బంది ధాన్యం నాణ్యతను పరిశీలించుటకు రైతు కల్లం వద్దకే వచ్చి ధాన్యం నాణ్యతను పరిశీలించడం జరుగుతుందన్నారు. వారు ఏ రోజు వస్తారో కూపన్ ద్వారా తెలియజేస్తారని, రైతులు ఆర్ఎస్కే నుండి కూపన్ ఖచ్చితంగా తీసుకొనవలెనని సూచించారు. రైతు విక్రయించిన ధాన్యము, వాటి విలువ తదితర వివరములతో కూడిన రశీదు కొనుగోలు సమయంలో ఇవ్వడం జరుగుతుందని, రశీదు కచ్చితంగా తీసుకునీ జాగ్రత్త చేసుకోవాలన్నారు. రైతుకు ఫండ్ ట్రాన్స్ఫర్ ఆర్డర్ కాపీనీ రైతుకు అందజేయడం జరుగుతుందని, రైతులు ఎట్టి మిల్లును సంప్రదించవలసిన అవసరం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ధాన్యము వాహనములలో ఎగుమతి చేసిన దగ్గర నుండి మిల్లు వద్ద దిగుమతి అయ్యేవరకు పరికరం ద్వారా ట్రాక్ చేయబడు తుందన్నారు. కనుక వాహన యజమానులు తమ వాహనములకు జిపిఎస్ పరికరాన్ని తప్పనిసరిగా అమర్చి మాత్రమే ధాన్యం రవాణా చేయాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఫండ్ ట్రాన్స్ఫర్ ఆర్డర్ కాపీకి రైతు వద్ద నుండి గాని, వారి సంబంధికుల నుండి గాని బయోమెట్రిక్ (వేలిముద్ర) తీసుకోవాల్సి ఉంటుందని, రైతులు సహకరించవ లసినదిగా ఆమె కోరారు. రైతు సేవా కేంద్రాల ద్వారా కాకుండా, ధాన్యమును బహిరంగ మార్కెట్లో అమ్మదలచిన రైతుల వివరములను రైతు సేవా కేంద్రంలో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. అర్హులైన రైతు పేరుతో మరొకరు ధాన్యం విక్రయించి దుర్వినియోగపరచకుండా ఈ జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలులో ఏ దిశలోనూ రైతు నష్టపోకుండా పూర్తి పారదర్శకతతో రైతుకు పూర్తి మద్దతు ధర వచ్చే విధముగా చేస్తున్న ఈ ప్రయత్నానికి రైతన్నలందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# జిల్లాలో 384 రైతు సహాయక కేంద్రాలను ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా గుర్తించడం జరిగింది...

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ...

**అక్షరవిజేత,భీమవరం:**
ఖరీఫ్ 2024-25 ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన అన్ని చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని, తొలి విడతగా తాడేపల్లిగూడెం మండలంలో అక్టోబర్ మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు సూచించడం జరిగిందన్నారు. ఇప్పటికే ఖరీఫ్ 2024-25 ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై పలు స్థాయిలలో పర్యవేక్షణ నిమిత్తం జిల్లా,డివిజనల్, మండల, గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటుచేసి తగు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు నిమిత్తం కావలసిన గోనెసంచులు, రవాణా కొరకు కావలసిన వాహణములను సమకూర్చడం జరుగుచున్నదన్నారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో రైతులకు ఖరీఫ్ 2024-25 ధాన్యం కొనుగోలు విధానంపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుచున్నదని తెలిపారు. ప్రధానంగా ఖరీఫ్ 2024-25 పంట కాలమునకు గాను రైతులకు వారికి నచ్చినటువంటి రైస్ మిల్లును ఎంపిక చేసుకొనే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. అలానే కనీస మద్దతు ధర, నాణ్యతా ప్రమాణాలు, ఎఫ్ టి ఓ బయోమెట్రిక్ విధానం, రైతులు స్వయంగా గోనె సంచులు, హమాలీలు, వాహనములు ఏర్పాటు చేసుకున్నట్లయితే వారికి ప్రభుత్వ లెక్కల ప్రకారం చెల్లించే పైకము గూర్చి అవగాహన సదస్సులలో రైతులకు వివరించడం జరిగిందన్నారు. రైతు సహాయక కేంద్రములలో కావలసిన మానవ వనరులను టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ మరియు హెల్పర్ లను సమకూర్చడం జరుగుచున్నదనీ, అలానే రైతు సహాయక కేంద్రములలో నాణ్యతా ప్రమాణాల పరీక్షలకు కావలసిన అన్ని పరికరాలను కూడా సమకూర్చడం జరుగుచున్నదనీ తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్లకు, డే టా ఎంట్రీ ఆపరేటర్లకు, హెల్పర్లకు, కస్టోడియన్ అధికారులకు మరియు రైస్ మిల్లు సంబంధిత వ్యక్తులకు మాస్టర్ ట్రైనర్ ల చేత పలుమార్లు జిల్లా, డివిజనల్, మండల, గ్రామ స్థాయి శిక్షణ తరగతులను నిర్వహించుటకు ప్రణాళికను రూపొందించడం జరిగినదని జిల్లా కలెక్టర్ తెలిపారు.







# పరీక్ష సమయాన్ని పెంచాలి భారత విద్యార్థి ఫెడరేషన్

## ఎస్ఎఫ్ఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ డిమాండ్

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
అనంతపురం జిల్లా రాయదుర్గం మండలంలోని ఎస్కే యూనివర్సిటీ డిగ్రీ మెగా సప్లిమెంటరీ సెమిస్టర్ పరీక్ష సమయాన్ని పెంచాలనీ
భారత విద్యార్థి పెండరేషన్ ఎస్ఎఫ్ఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ డిమాండ్ చేశారు అనంతరం మాట్లాడుతూ2015 సంవత్సరం నుండి 2019 వరకు ఉన్న డిగ్రీ విద్యార్థుల మెగా సప్లిమెంటరీ సెమిస్టర్ పీజుల సమయం నేటి తో ముగుస్తుంది పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకోవాలని కోరారు సెమిస్టర్ ఫీజుల సమయాన్ని పెంచాలనీ ఎస్.కె యూనివర్సిటీ వీ సీ %ాఖీ×% గా తెలియజేశారు శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో ప్రతి ఒక్క డిగ్రీ కాలేజీ అటాచ్మెంట్ అయ్యి ఉంటాయి ఇందులో 2015 నుండి 2019 సంవత్సరం వరకు కొన్ని వేల మంది సెమిస్టర్ లో ఫెయిల్ అయిన విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు అని కోరారు కొన్ని రోజులు క్రితం ఎస్ కే యూనివర్సిటీ మెగా సప్లిమెంటరీ విధానాన్ని తీసుకుని వచ్చింది ఈ విధానం ఇప్పటికి చాలామంది విద్యార్థులకు సమాచారం తెలికపోవడంతో ఈ మధ్యకాలంలో ఎక్కువగా విద్యార్థి సంఘాలను అప్రోచ్ అవడం కూడా జరుగుతుందన్నారు విద్యార్థులు జీవన ఉపాధి కోసం బెంగళూరు హైదరాబాద్ తదితర ప్రాంతాలలో జీవనం సాగిస్తున్నారు ఇలాంటి పరిస్థితులలో మెగా సప్లిమెంటరీ విధానం సమయం నేటితో ముగుస్తుండడంతో విద్యార్థిని విద్యార్థులలో ఆందోళన నెలకొంది ఇన్ని రోజులు చదివిన చదువులకు ఇప్పటికైనా కనీసం వ్రాసుకోవడానికి ఒక అవకాశం ఇచ్చిన ఎస్కే యూనివర్సిటీ విద్యార్థులకు అవకాశంగా భావించి ప్రొవిజినల్ సర్టిఫికేట్లు కోసం సెమిస్టర్లు ఫీజులు కట్టి పాస్ అవుదాం అనుకున్న విద్యార్థిని విద్యార్థులకు మరింతగా సమయాన్ని కేటాయించి జిల్లాలో చదువుకొని ఇతర



రాష్ట్రాల్లో ఉపాధి కోసం వెళ్లిన పేద విద్యార్థినీ విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని మెగా సప్లిమెంటరీ ఫీజుల సమయాన్ని పెంచాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ వీ సీ డిమాండ్ చేశారు.

# పేదలపై అక్కసేలా?

'పోలీసులు మా బ్యాగ్, బుక్స్ తీసుకునే టైం కూడా ఇవ్వకుండా ఇళ్లను కూల్చివేశారు. ఇప్పుడు ఎట్లా చదువుకోవాలో మాకు అర్థం కావడం లేదు' అంటూ హైడ్రా దురాగతాలను వివరిస్తూ అభం శుభం తెలియని చిన్నారి కన్నీటి పర్యంతమైన తీరు చూపరులను సైతం కంటతడి పెట్టించింది. రాష్ట్రంలో హైడ్రా కూల్చివేతల కారణంగా పేదలు పడుతున్న కష్టాలు,తీస్తున్న కన్నీళ్లు, పెడుతున్న ఆక్రందనలు అన్నీ ఇన్నీ కావు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అలవికాని హామీలిచ్చిన విషయం తెలిసిందే. ఆ హామీలు ఎక్కడికక్కడ పేరుకుపోయేసరికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కొత్తగా 'హైడ్రా'మాకు తెరదీసింది. సీఎం రేవంత్ చేసే ఈ రాజకీయాలను 'డైవర్షన్ పాలిటిక్స్' అని ఘంటాపథంగా వర్ణించవచ్చు.

గ్రేటర్ హైదరాబాద్ నగర పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చైర్మన్‌గా ఏర్పాటు చేసిన హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్) వ్యవహారం రోజురోజుకు వివాదాస్పదం అవుతూనే ఉన్నది. గతంలో జంట నగరాల కేంద్రంగా వందలాది చెరువులుండేవి. వాటిని కబ్జాదారులు ఆక్రమణ చేసి, నిర్మాణాలూ చేశారు. ఇదంతా ఒకటీ, రెండు రోజుల్లో జరిగిన తతంగం కాదు. కాంగ్రెస్, టీడీపీ పాలనలోనే ఈ నిర్మాణాలు మొదలయ్యాయి. హైదరాబాద్ చుట్టూరా ధనవంతులు, రాజకీయ నాయకులు, సినిమా, వ్యాపారవేత్తలు చెరువులను, కుంటలను ఆక్రమించేసి నిర్మాణాలు చేపట్టారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులైతే పెద్ద ఎత్తున అపార్ట్‌మెంట్లను నిర్మించి మధ్య తరగతి ప్రజలకు అమ్మి సొమ్ము చేసుకున్నారు. ఈ నిర్మాణాలకు పదో, పరకో తీసుకొని టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతులు ఇవ్వడంతో అక్రమ నిర్మాణాలు మూడు పువ్వులు, ఆరు కాయలుగా విస్తరించాయి. చెరువులను కబ్జా చేయడంతో వాటి నీటి నిల్వ పరిధి (ఎఫ్‌టీఎల్) రానురాను కుంచించుకుపోయింది. అనుమతులు ఇచ్చే సమయంలో చెరువులు, కుంటలను కాపాడాల్సిన నీటి పారుదల, రెవెన్యూ శాఖల అధికారులు ఏం చేశారన్నది సమాధానం లేని ప్రశ్నగా మిగిలిపోయింది. దీంతో మహా నగరమైన హైదరాబాద్‌లో భారీ వర్షాలు పడ్డప్పుడల్లా పలు కాలనీలు నీటిలో మునిగిపోతున్నాయి. ఇంత పెద్ద నగరానికి ఒక పటిష్ఠమైన భవిష్యత్తు ప్రణాళిక లేకపోవడం విచారించదగిన విషయమే.

అయితే రాష్ట్ర ప్రభుత్వం, హైడ్రా అధికారులు ముందుగా చేయవలసిన పని ఏమంటే హైదరాబాద్‌లో మొత్తం ఎన్ని చెరువులున్నాయి? ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లలో ఏ మేరకు ఆక్రమణలు జరిగాయి? ఆక్రమించిన వారి వివరాలను పూర్తిస్థాయిలో సేకరించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఆక్రమణదారులకు ముందుగా నోటీసులు ఇచ్చి, ఆ తర్వాతే కూల్చివేత పనులు షురూ చేయాలి. అయితే, కబ్జా చేసిన ధనవంతుల నిర్మాణాలను కూల్చితే సమస్యేమీ లేదు. కానీ, పేద, మధ్య తరగతి ప్రజల నిర్మాణాలను కూల్చితేనే అసలు సమస్య. వాళ్లు పైసా పైసా పోగు చేసుకొని కొనుక్కున్న, లేదా కట్టుకున్న ఇండ్లు అవి. అలాంటి



నిర్మాణాలను కూలిస్తే వాళ్లు పడే బాధ వర్ణనాతీతం. కబ్జాలకు ప్రధాన కారణం అసలు వీళ్లేనా, కాదా అని ఒక్కసారి తనిఖీ చేయాలి. ఒకవేళ వాళ్లే అయితే, అక్రమ నిర్మాణాల్లో నివసిస్తున్న పేద ప్రజలకు ప్రత్యామ్నాయ మార్గాలను చూపవలసిన అవసరం ప్రభుత్వంపై ఎంతైనా ఉన్నది. అయితే, ఈ కబ్జా పర్వంలో భాగస్వాములైన నీటిపారుదల, మున్సిపల్, రెవెన్యూ శాఖ అధికారులను తప్పుపట్టాల్సిన అవసరం లేదా అని ఒక్కసారి ప్రభుత్వం అవలోకనం చేసుకోవాలి. అధికార యంత్రాంగం పటిష్ఠంగా ఉంటే అసలు అక్రమ నిర్మాణాలు జరిగేవే కావనేది వేరే విషయం.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక కాలనీలో నిర్మించిన ఆక్రమణలు కూల్చివేసినప్పుడు ప్రతిపక్ష నాయకుడిగా రేవంత్‌రెడ్డి.. 'నిర్మితమై ఉన్నవాటిని కూల్చడం పద్ధతి కాదు, ఎంతో కొంత జరిమానా విధించి ఆ నిర్మాణాలను రెగ్యులరైజ్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద లేదా?' అని ప్రశ్నించారు. నేడు ఆ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నది.నాడు పేదల పక్షాన నిలిచిన రేవంత్ రెడ్డి, నేడు పేదల ఇండ్లను కూల్చడం సరైన నిర్ణయమేనా? అని ఆయన ఒక్కసారి ప్రశ్నించుకోవాలి. 'హైడ్రా' విధానం మంచిదే కావచ్చు కానీ, తెలిసో, తెలియకో ఎవరో అమ్మిన భూములను, భవనాలను కొనుక్కున్న మధ్య తరగతి ప్రజలు ఎందుకు బలి కావాలి? ఇలాంటివారికి ప్రభుత్వం భరోసా ఇవ్వాల్సిన అవసరం లేదా? ఇలాంటివాళ్లకు ప్రభుత్వం వేరేచోట ఇంటి స్థలాలను కేటాయించాలి. అప్పుడే 'హైడ్రా' చేస్తున్న పనికి అర్థం ఉంటుంది. అంతేకానీ, హడావుడిగా ఇవి అక్రమ నిర్మాణాలంటూ కూల్చివేస్తే పేద ప్రజలు రోడ్డున పడతారనే విషయాన్ని ముఖ్యమంత్రి మరిచిపోకూడదు.

–జీడిపల్లి రాంరెడ్డి96666 80051

## గుర్తుతెలియని వ్యక్తి మరణం

### - సిఐ చెన్నకేశవరావు



**అక్షర విజేత కోటనందూరు.**

కాకినాడ జిల్లా కోటనందూరు పోలీస్ స్టేషన్ పరిధిలో భీమవరపుకోట గ్రామ శివారు సుమారు 35 నుంచి 40 సంవత్సరాలు వయస్సు గలిగిన మగ వ్యక్తిని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పొడిచి చంపినట్లుగాను భీమవరపుకోట విఆర్ఓ సత్యనారాయణ ఇచ్చిన రిపోర్ట్ పై కోటనందూరు ఎస్సై కేసు నమోదు చేయగా తుని సర్కిల్ ఇన్స్పెక్టర్ చెన్నకేశవ గారు నేర స్థలాన్ని క్లూస్ టీం మరియు డాగ్ స్క్వాడ్ సహాయం తో నే రస్థలన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

## నేడు అన్నదేవరపేటలో

## భారీ అన్న సమారాధన కార్యక్రమం

**అక్షర విజేత, దేవరపల్లి**



తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో వినాయక ఊరేగింపు ముగింపు పురస్కరించుకొని. గురువారం నాడు. గ్రామంలో శ్రీ లక్ష్మీ గణపతి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్న సమా రాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో గ్రామంలోని అందరూ కులమతాలకు, అతీతంగా అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొనాలని శ్రీ లక్ష్మీ గణపతి వినాయక ఉత్సవ కమిటీ తెలియజేశారు.

## విఘ్నేశ్వర లారీ ఓనర్స్ , డ్రైవర్స్అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకుని ఊరేగింపు

### - భారీ అన్న సమారాధన కార్యక్రమం

### - సుమారుగా 3,000 మంది



**అక్షర విజేత, దేవరపల్లి**



తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గ దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలో శ్రీ విఘ్నేశ్వర లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. బుధవారం వినాయక నిమజ్జనం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా. గరగ నృత్యాలు, బ్యాండ్ మేళాలు, బాణాసంచా లతో అత్యంత వైభవంగా. నిర్వహించారు. ఉత్సవాలు ముగింపు పురస్కరించుకుని అసోసియేషన్ కార్యాలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు అన్న సమారాధనలు సుమారుగా 3,000 మంది ప్రజలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో శ్రీ విఘ్నేశ్వర లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్, వర్కర్ల యూనియన్ అసోసియేషన్. అధ్యక్షులు కైరం అప్పారావు నాయుడు, ఉపాధ్యక్షులు బూదేటి. సుబ్రహ్మణ్యం, భూదేటి రామచంద్రం, శ్యాంసుందర్, యూనియన్, సభ్యులు. లారీ ఓనర్స్, డ్రైవర్స్, వర్కర్స్, గ్రామ ప్రజలు,, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

**అక్షర విజేత డి. హీరేహల్ ప్రతినిధి**



డీ.హీరేహల్ మండలంలో వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. మండల పరిధిలోని మల్లికేతికి చెందిన లక్ష్మీ మొక్కజొన్నకు ఉపయోగించే మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం బళ్లారి విమ్స్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందింది. తల్లి శివమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గురుప్రసాద్ రెడ్డి తెలిపారు.

## పేరుపాలెం బీచ్‌లో యువ కుడు గల్లంతు...

### - యువకుడు(ప్రవీణ్) గురించి గాలింపు చర్యలు ముమ్మరం...



**అక్షరవిజేత,భీమవరం:**

భీమవరం స్థానిక మెంటే వారి తోటకు చెందిన గంధం రాజు కు ఇద్దరు కుమారులు వారిలో, పెద్ద కుమారుడు ప్రభు చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఇద్దరు అన్నదమ్ములు పేరుపాలెం బీచ్ లో స్నానానికి వెళ్లి వారిలో చిన్న కుమారుడు ప్రవీణ్ కుమార్ (17) పేరు పాలెం బీచ్ లో గల్లంతు అయ్యారు. ప్రస్తుతం వారిలో ఒకరు భీమవరంలో బిస్కెట్ షాప్ లో పని చేస్తున్నారు ఇద్దరు కుమారులు. తండ్రి తాడేపల్లిగూడెం ఆర్టీసీలో పనిచేస్తున్నాడు. మెంటే తోట యూత్ ఆధ్వర్యంలో ఈ రోజు జరిగిన అన్నదాన కార్యక్ర మంలో ప్రవీణ్ పాల్గొన్నాడు. దీనితో మెంటే వారి తోట లో విషాదఛాయలు అలుము కున్నాయి శోకసంద్రంలో కుటుంబ సభ్యులు

## దళితుల సమస్యలను త్వరగా పరిష్కరి

### - సమత సైనిక్ దళ్ నిర్వాహకులు



**రామసముద్రం. సెప్టెంబర్ 18 అక్షర విజేత.**

రామసముద్రం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు సమత సైనిక్ దల్లు నాయకులు ఎస్ఐ వెంకటసుబ్బయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. వారు మాట్లాడుతూ దళితుల సమస్యలను మీ నోటీసుకు వచ్చిన యెడల వాటిపైన ప్రత్యేక చర్యలు తీసుకొని వెంటనే న్యాయం జరిగేట్లు చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సమత సైనిక్ దళ్ అధ్యక్షుడు జయరాజు,జనరల్ సెక్రెటరీ రామంజులు,వైస్ ప్రెసిడెంట్ బాలాజీ,ట్రెజరర్ శివశంకర, జాయింట్ సెక్రెటరీ ఊలపాడు లపాడు శ్రీ నివాసులు,నెంబర్లు నారాయణస్వామి,శంకర, రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ వెంకటసుబ్బయ్యను ఘనంగా సన్మానించిన దళిత నాయకులు



**రామసముద్రం.సెప్టెంబర్ 18 అక్షర విజేత**

మండలం పోలీస్ స్టేషన్ కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ వెంకటసుబ్బయ్య ను పూలు మాల వేసి సన్మానించి. మర్యాదపూర్వకంగా కలిసిన దళిత నాయకులు ఏపీ రాష్ట్ర దళిత సంఘం అధ్యక్షుడు. పుంగనూరు ఎం శంకరప్ప,కృష్ణప్ప మాట్లాడుతూ. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు

చిన్న చిన్న సమస్యలు కేసులు.వస్తే వెంటనే పరిష్కారం చేసేందుకు కృషి చేయాలని. ఎస్ఐని కోరినట్లు తెలిపారు.అలాగే కర్ణాటక మద్యం విక్రయించిన.మద్యం తాగి వాహనం నడిపిన కఠిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ట్రాఫిక్ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఎస్ఐ నీ కోరారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు.రాష్ట్ర దళిత సంఘం సెక్రటరీ. సిటీ గంగప్ప. రామసముద్రం మండలం ఎస్సీ సెల్ సెక్రటరీ. ఎన్ కృష్ణప్ప. దళిత నాయకులు. నారాయణస్వామి,కార్యదర్శి శివ. దిన్నిపల్లి. వెంకటరమణ. రెడ్డప్ప.దిన్నేపల్లి రమణ. పుంగునూరు. ప్రభు. రాజేష్ప్రెజర్లు పాల్గొన్నారు.